# శివయ్య సేవలో రష్యాభక్తుల పూజలు

శ్రీకాళహస్తి, నవంబర్ 18 ప్రభాతవార్త



శ్రీకాళహస్తీశ్వరాలయానికి విదేశీభక్తుల తాకిడి అధికమౌతుంది. ఇక్కడ నిర్వహించే రాహుకేతు దోష నివారణ పూజలను గత కొన్ని సంవత్సరాలుగా రష్యాకు చెందిన భక్తులు జరిపించుకుంటున్నారు. వారు కార్తీక మాసంలో ఇక్కడకు రావటం భక్తి శ్రద్దలతో మన హిందూ సంప్రదాయం మేరకు కట్టుబొట్టుతో మహిమాన్వితమైన రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకకుంటున్నారు. ఈ నేపధ్యంలో మంగళవారం 40 మంది ఇక్కడి రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్నారు. వారికి అలయ అభిషేక గురుకుల్ నిరంజన్‌స్వామి, ఆలయానికి చెందిన నాగయ్యలు వారికి ఆలయ ప్రాశస్త్యం గురించి వివరించారు. వారికి స్వామి అమ్మవార్ల దర్శనం ఏర్పాటు చేసారు.

# తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త



# పంటలపై ఏనుగుల దాడులు.. భయాందోళనలు రైతులు

రామకుప్పం, నవంబర్ 18 ప్రభాతవార్త



మండలంలో ననియాల గ్రామ అటవీ శివార్లలో రెండు రోజులుగా జంట ఏనుగులు పంట పొలాలపై పడి రైతులకు అపారనష్టం కలిగిస్తున్నాయి. కోదండ, కామరాజునాయక్, రఘునాయక్, స్వామినాయక్, శంకర్ నాయక్‌లనుచెందిన వరి, దశరథనాయక్‌లు చెందిన రాగి పంటలను తిన్నంత తిని తొక్కి నాశనం చేయడమే కాక డ్రిప్ పరికరాలు కూడా చిందరవందర చేశాయి. రెండు రోజులుగా ననియాల, ననియాల తాండా గ్రామ సమీపంలో ఏనుగులు సంచరించడంతో రైతులు భయాందోళనలకు గురవుతున్నారు. పగటిపూట అటవీ ప్రాంతంలో, చీకటి పడితే జనావాసంలోకి పంట పొలాలపై యధేచ్ఛగా ఏనుగులు సంచరిస్తున్నాయి. ఫారెస్ట్ అధికారులు టపాకాయలు, బాణసంచా పేల్చి అటవీ ప్రాంతంలోకి మళ్లించేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. గతంలో చేపట్టిన కందకాలు సోలార్ కంచె మరమ్మత్తులుచేసి ఏనుగుల నిరోధానికి పరిష్కారం చూపాలని తమకు నష్టమైన పంట అంచనా వేసి పరిహారం ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.

# హంస వాహనంపై సరస్వతి అలంకారంలో వీణాపాణి

## - ఉదయం పెద్దశేష వాహనంపై ఊరేగిన సిరులతల్లి అలివేలు మంగ



హంసవాహనంపై సర్వసతి అలంకారంలో పద్మావతి అమ్మవారు,



పెద్దశేషవాహనంపై ఊరేగిన అలివేలుమంగ

తిరుచానూరు, నవంబర్ 18, ప్రభాతవార్త : హంస వాహనంపై సరస్వతి అలంకారంలో తిరుమాడవీధులలో విహరిస్తూ వీణాపాణి భక్తులను అనుగ్రహించారు. తిరుచానూరు కార్తీక బ్రహ్మోత్సవాల్లో రెండవ రోజు మంగళవారం సాయంత్రం సరస్వతి దేవి అలంకారంలో భక్తులకు అభయం ఇచ్చారు. ఈ సందర్బంగా ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేలుకొలుపి సహస్రనామార్చన నిత్య అర్చన నిర్వహించారు. అనంతరం ఉత్సవ విగ్రహాన్ని వాహన మండపంకు వేంచెపుచేసి సర్వాంగ సుందరంగా అలంకరించారు. అనంతరం పెద్ద శేష వాహనంపై కొలువు తీర్చి తిరుమడ వీధులలో విహరించారు. మధ్యాహ్నం ఆలయ ముఖమండపం వద్ద అమ్మవారికి కన్నుల పండుగగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. తర్వాత ఉత్సవర్లను వాహన మండపంకు వేంచేపు చేసి వజ్ర, వైడూర్య, మనిమాణిక్యాలతో సర్వాంగ సుందరంగా అమ్మవారిని అలంకరించి హంస వాహనంపై వీణపానిగా కొలువు తీర్చారు. జోరు వాన లో సైతం పద్మావతి అమ్మవారు తిరుమడవీధులలో విహరిస్తూ భక్తులను కటాక్షించారు. జోరు వానని కూడా లెక్కచేయకుండా పెద్ద సంఖ్యలో భక్తులు కర్పూర నిరాజనాలతో అమ్మవారి కృపాకటాక్షాలకు పాత్రులైనారు. వాహనసేవలో పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామి, యిఓ అనిల్ కుమార్ సింగల్, జేఈఓ వీరబ్రహ్మం సివిఎస్వో కే.వి.మురళీకృష్ణ, తిరుపతి ఎస్పీ సుబ్బారాయుడు ఆలయ డెప్యూటీ ఈవో హరింద్రనాథ్, ఆలయ అర్చకులు బాబుస్వామి, సూపరెంటెంట్ రమేష్, ప్రసాద్, ఏవీఎస్ఓ రాధాకృష్ణ మూర్తి, ఆర్జిత ఇన్స్పెక్టర్ చలపతి, వాహనం ఇన్స్పెక్టర్ సుభాస్కర్, ప్రసాదం ఇన్స్పెక్టర్ సుబ్బరాయుడు, అధికారులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశి, ద్వాదశి

# దర్శనాలు ఆన్‌లైన్‌లోనే!

## -పూర్తిగా ఆఫ్‌లైన్ టోకెన్లకు స్వస్తి పలికిన టిటిడి



తిరుమల, నవంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి: ధనుర్మాసంలో వైకుంఠద్వార దర్శనం వైకుంఠ ఏకాదశి, ద్వాదశి పర్వదినాలతోబాటు అదనంగా మరో ఎనిమిదిరోజులు తిరుమల ఆలయంలో భక్తులను అనుమతించనున్న విషయం విదితమే. పదిరోజుల వైకుంఠ ద్వార దర్శనాలను పూర్తిగా ఆన్‌లైన్‌చేస్తూ టిటిడి నిర్ణయించింది. డిసెంబర్ 30, 31, జనవరి 1వతేదీలకు సంబంధించి మూడురోజుల దర్శనాలను ఆన్‌లైన్‌లో ఈ డిప్ విధానంలో టోకెన్లు బుక్‌చేసుకోవాలని తెలిపింది. ఆ మూడురోజులు 2.10లక్షలమంది భక్లుకు దర్శనం చేయించనున్నారు. మిగిలిన 8రోజులకు 6లక్షలమంది వరకు దర్శనం చేయించాలనే లక్ష్యంగా పెట్టుకున్నారు. సామాన్యభక్తుల దర్శనాలకే అధిక ప్రాధాన్యతనిచ్చేలా పదిరోజుల వైకుంఠద్వారదర్శనాన్ని 182గంటలు మొత్తం ఉండగా ఇందులో 164గంటలు సామాన్యభక్తులకే కేటాయించారు. ఆ మూడురోజులు అన్ని దర్శనాలు పూర్తిగా రద్దుచేశారు. ప్రోటోకాల్ విఐపిలు స్వయంగా వస్తే వారికి వైకుంఠద్వార దర్శనం కల్పిస్తారు. గతంలోలాగా తిరుపతి, తిరుమలలో ఆఫ్‌లైన్‌లో టోకెన్లు విధానాన్ని పూర్తిగా రద్దుచేశారు. మంగళవారం అన్నమయ్యభవనంలో టిటిడి బోర్డు అత్యవసర సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలకనిర్ణయాలు తీసుకుని మీడియాకు వెల్లడించారు. ఈ డిప్ విధానంలో సర్వదర్శనం టోకెన్లు పొందడానికి నవంబర్ 27వతేదీ నుండిడిసెంబర్ 1వరకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఉంటుంది. డిసెంబర్ 2వతేదీ లాటరీ ద్వారా ఎంపికైన భక్తులకు టోకెన్లు కేటాయిస్తారు. టిటిడి వెబ్‌సైట్, మొబైల్‌యాప్, వాట్సాప్‌ద్వారా పారదర్శకంగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.. పదిరోజులు పాటు సిఫార్సు లేఖలను రద్దుచేశారు. కేవలం ప్రోటోకాల్ ప్రముఖులకే దర్శనాలు కల్పిస్తారు. తిరుపతి, తిరుమల స్థానికులకు వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి రోజుకు 5వేల టోకెన్లను ఆన్‌లైన్‌లోనే విడుదల చేస్తారు. ఈ టోకెన్లను స్థానికులు అందుకుని వైకుంఠద్వార దర్శనం చేసుకోవాలని టిటిడి బోర్డు విజ్ఞప్తి చేసింది. గతంలో జరిగిన ఘటనలను దృష్టిలో ఉంచుకుని ఆఫ్‌లైన్‌ను పూర్తిగా రద్దుచేశారు. జనవరి 2నుండి 8వతేదీ వరకు ఎలాంటి టిక్కెట్లు, టోకెన్‌లు లేకుండా తిరుమలకు వచ్చినా సాధారణ సర్వదర్శనంలో భక్తులకు వైకుంఠద్వార దర్శనం చేయించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఛైర్మన్ బిఆర్‌నాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో టిటిడి ఈఓ అనిల్‌కుమార్‌సింఘాల్, అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, సివిఎస్ఓ కెవి మురళీకృష్ణ, ఆలయ డిప్యూటీ ఈఓ ఎం.లోకనాథం, వింగ్ విఎస్ఓ ఎస్టీవిరామ్‌కుమార్, బోర్డు సభ్యులు భానుప్రకాశ్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, పనబాకలక్ష్మి, సిపిఆర్ఓ డాక్టర్ తలారి రవి, పిఆర్ఓ నీలిమ పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి కంకణం

## - యువత డ్రగ్స్ బారిన పడకుండా పక్కా చర్యలు- కళాశాలల్లో యాంటీ డ్రగ్స్ కమిటీలు ఏర్పాటు

## - బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు, ప్రధాన కూడళ్లలో గట్టి నిఘా - నార్కొటిక్ కమిటీ సమావేశంలో కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎస్పీ తుషార్ డూడిలు



చిత్తూరు, నవంబర్ 18 ప్రభాతవార్త: చిత్తూరు జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి కంకణం కట్టుకుని విధులు నిర్వర్తించాలని కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎస్పీ తుషార్ డూడిలు పిలుపునిచ్చారు. కలెక్టరేట్‌లో మంగళవారం కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎస్పీ తుషార్ డూడితో కలిసి నార్కొటిక్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రెవెన్యూ, విద్యాశాఖ, అర్టీసీ, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కలెక్టర్, ఎస్పీలు మాట్లాడుతూ దేశ భవిష్యత్తుకు పునాదులైన యువత డ్రగ్స్ బారిన పడకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలన్నారు. యువతను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై వుందని, మాదకద్రవ్యాలను కట్టడి చేయడానికి ముందస్తు పర్యవేక్షణ, అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలన్నారు. కళాశాలలు, ఇతర విద్యాసంస్థల్లో విద్యార్థులు మాదకద్రవ్యాల నుండి విముక్తి పొందడానికి పక్కా గా నిఘా వుంచాలని ఆదేశించారు. మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాకు సంబంధించిన సంఘటనలను ఆలస్యం చేయకుండా నివేదించాలని అధికారులను కోరారు. ఎక్సైజ్, అటవీశాఖలు కఠిన నిఘా పెట్టాలని, అలాగే వ్యవసాయ అధికారులు గ్రామ రెవెన్యూ అధికారులకు సహకరించి మాదకద్రవ్యాల కార్యకలాపాలను చట్టం అమలు చేసే సంస్థలకు చెప్పాలన్నారు. అర్డీఓలు, డిఎస్పీలు వారి పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో యువత మత్తు పదర్ధాలకు బానిస కావడం ద్వారా ఎదుర్కొనే చట్టపరమైన అనేక సమస్యల గురించి అవగాహన కల్పించాలన్నారు. డ్రగ్స్ నియంత్రణ కోసం పని చేసే స్వచ్ఛంధ సంస్థలను సైతం ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలన్నారు. సమావేశంలో వ్యవసాయ శాఖ జెడి మురళీకృష్ణ, జిల్లా ఎక్సైజ్ అధికారి శ్రీనివాస్, జిల్లా హార్టికల్చర్ అధికారి మధుసూధన్‌రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి వరలక్ష్మి, జిల్లా రవాణా అధికారి నిరంజన్‌రెడ్డి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నేడు స్వర్ణమ్మకు హారతులు

## స్వర్ణముఖికి కన్నులు మిరుమిట్లు కొల్పునట్లు ముస్తాబు



శ్రీకాళహస్తి, నవంబర్ 18 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయంలో బుధవారం రాత్రి కార్తీక బహుళ అమావాస్య సందర్భంగా జీవనది స్వర్ణముఖి నదిలో 'గంగా హారతులకు' సుమూహూర్తంగా నిర్ణయించారు. వారం రోజులుగా ఇటు ధర్మకర్తల మండలి ఛైర్మెన్ కొట్టె సాయిప్రసాద్, మరో వైపు ఇఓ డి.బాపిరెడ్డి స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి

## తుఫాను హెచ్చరికతో గుబులు

సూచనలతో పరుగులు తీసి పర్యవేక్షించారు. ఏర్పాట్లు చేపట్టారు. స్వర్ణముఖి తీరాన్ని కన్నులు మిరుమిట్లు కొల్పునట్లు ముస్తాబు చేసారు. అయితే మంగళవారం ఉదయం నుంచి తుఫాను ప్రభావంతో వర్షం కురుస్తుంది దాంతో అధికారులుఆందోళన చెందుతున్నారు. వేలాది మహిళలు వస్తారనే అంచనాలతో ఏర్పాట్లు చేసారు. వర్షం వచ్చినా ఇబ్బంది లేకుండా షెడ్డులను ఏర్పాటు చేసారు.

**ప్రతిష్టాత్మకంగా స్వర్ణమ్మ హారతులు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వర్ణమ్మ హారతులకు' విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి డి.బాపిరెడ్డి, ఇఇ మురళీధర్‌రెడ్డి తెలిపారు. వారు ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఆలయం సారథ్యంలో ఈ నెల 19న స్వర్ణముఖి నదిలో హారతుల కార్యక్రమాల్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఇక్కడ ధార్మిక కార్యక్రమాలకు పెద్దపీట వేయటానికి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి స్వర్ణమ్మ హారతులు మహిళా మనోభావాలకు అనుగుణంగా నిర్వహించుటకు నిర్ణయించినట్లు తెలిపారు. వచ్చిన భక్తులు, ముఖ్యంగా మహిళా భక్తులు కార్తీక మాసంలో శివాలయంలో దీపం వెలిగించుటకు నదిలో హారతులివ్వటానికి ఎంతో ప్రాధాన్య ఇస్తారన్నారు. ఈ నేపధ్యంలో విస్తృతస్థాయి ఏర్పాట్లు చేపట్టామన్నారు. ఆలయానికి తమ అంచనాలకు మించి భక్తులు వస్తున్నారని వారికి సుదర్శనం, సత్వర దర్శనం కల్పించుటకు పలు సంస్కరణలు చేపట్టినట్లు వివరించారు. రద్దీ రోజుల్లో అందరికి దర్శనం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## రూ.25 కోట్లు విడుదలకు

# టీటీడీకి ప్రభుత్వ అనుమతి జారీ

కాణిపాకం, నవంబర్ 18 ప్రభాతవార్త:



కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో సుమారు 25 కోట్లు రూపాయల వ్యయంతో అతిధి గృహం, రెండు సాముహిక కళ్యాణ మండపాలను నిర్మించడానికి కావలసిన 25 కోట్లు రూపాయలను విడుదల చేయడానికి అనుమతినిస్తూ ప్రభుత్వం మంగళవారం అనుమతి ఉత్వర్వులు (జీఓ) జారీ చేసింది. కాణిపాకం దేవస్థానం అభ్యర్ధన మేరకు 25 కోట్లు రూపాయలతో టీటీడీ ఆధ్వర్యంలో కాణిపాకం దేవస్థానంలో ఒక అతిథి గృహం, రెండు సామూహిక కళ్యాణ మండపాలను నిర్మించడానికి నిధులను మంజూరు చేయాలని టీటీడీ ఛైర్మన్ బిఆర్.నాయుడు అధ్యక్షతన గత నెల 28న జరిగిన టీటీడీ పాలకమండలిలో తీర్మానం చేసిన విషయం విధితమే. ఈమేరకు నిధులు మంజూరు చేయడానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ టీటీడీ ప్రభుత్వ అనుమతికి లేఖ రాసింది. దీనితో పాలక మండలి తీర్మానం మేరకు కాణిపాకం దేవస్థానకు 25 కోట్లు రూపాయల నిధులను విడుదల చేయడానికి అనుమతినిస్తూ దేవాదాయ, ధర్మాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ ఎం.హరి జవహార్‌లాల్ మంగళవారం ఉత్వర్వులు జారీ చేశారు. ఇందుకు సహకరించిన రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్, టీటీడీ ఈఓ అనిల్ కుమార్ సింఘాల్, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి హరి జవహార్‌లాల్, కమీషనర్ రామచంద్రమోహన్, కాణిపాకం ఆలయ ఛైర్మన్ వి.సురేంద్రబాబులకు ఈఓ కె.పెంచల కిషోర్ దన్యవాదాలు తెలిపారు. సంభందిత పనులను త్వరలో టెండర్లు నిర్వహించి ప్రారంభించనున్నట్లు ఈఓ తెలిపారు.

# అన్నదాత సుఖీభవ

## - నేడు రైతు బ్యాంకు ఖాతాలకు రూ.7 వేలు జమ

చిత్తూరు, నవంబర్ 18 ప్రభాతవార్త: అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్ యోజన పథకం కింద జిల్లాలోని రైతుల బ్యాంకు ఖాతాలకు బుధవారం 7 వేల రూపాయలు జమ కానున్నాయి. జిల్లాలోని రైతులకు ఇది వరకు అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్ యోజన పథకం కింద మొదటి విడతలో 7 వేల రూపాయలు జమ అయ్యాయి. ప్రస్తుతం 2వ విడత అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్ యోజన పథకం ద్వారా నిధులు జమ కానున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ ద్వారా 2వ విడతగా ఒకొక్క రైతుకు 5 వేల రూపాయలు చెప్పున జిల్లాలోని 2,05,753 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లోకి 102.88 కోట్ల రూపాయలు జమ కానున్నాయి. అలాగే పిఎం కిసాన్ యోజన పథకం 2వ విడతలో ఒకొక్క రైతు బ్యాంకు ఖాతాలో 2 వేల రూపాయలు జమ కానున్నాయి. ఈ మేరకు జిల్లాలో పిఎం కిసాన్ యోజన పథకం కింద 1,67,900 మంది రైతులకు వారి బ్యాంకు ఖాతాల్లో 33.58 కోట్ల రూపాయలు జమ కానున్నాయి. అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్ యోజన పథకం 2వ విడతలో జిల్లాలోని 3,73,653 మంది రైతు బ్యాంకు ఖాతాల్లో రూ.136.46 కోట్లు జమ కానున్నాయి.

**ప్రతి నియోజకవర్గంలో అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్ యోజన కార్యక్రమం**

అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్ యోజన 2వ విడత నిధులు రైతుల బ్యాంకు ఖాతాలకు బుధవారం జమ కానుండటంతో జిల్లా అధికార యంత్రాంగం ఈ కార్యక్రమంను ప్రతి నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించడానికి పక్కాగా ఏర్పాటు చేపట్టి పూర్తి చేసింది.

## నేటినుంచి కుప్పంలో

# నారా భువనేశ్వరి పర్యటన

## విద్యార్థులు..మహిళలతో గ్రామాల్లో ముఖాముఖి.. ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున చేయూత !!

కుప్పం, నవంబర్ 18 ప్రభాతవార్త



సిఎం చంద్రబాబునాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి కుప్పం నియోజకవర్గంలో బుధవారం నుంచి నాలుగు రోజులపాటు పర్యటించనున్నారు. ఈపర్యటనలో భాగంగా విద్యార్థులు, మహిళలతో ముఖాముఖి కార్యక్రమాలు నిర్వహిస్తారు. అలాగే ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున తోపుడు బళ్లు, కుట్టుమిషన్లు అర్హులకు పంపిణీ చేయనున్నారు. కుప్పంలో నారా భువనమ్మ పర్యటన వివరాలిలా.. 19న మధ్యాహ్నం 2గంటలకు ద్రవిడ వర్సిటీలో విద్యార్థులతో ముఖాముఖి నిర్వహిస్తారు. అక్కడే అలీప్ ప్రాజెక్ట్‌లోని మహిళా పారి శ్రామికవేత్తలతో మాట్లాడతారు. సాయంత్రం గుడుపల్లె మండలం మల్లప్ప కొండలో కార్తీక దీపోత్సవంలో పాల్గొని కడపల్లి వద్దగల స్వగృహం చేరుకుంటారు. 20న ఇంటి వద్ద ప్రజలనుంచి వినతులు సీ్వకరిస్తారు. 10.30గంటలకు కుప్పంలోని డికెపల్లి చెరువు వద్ద జలహారతికార్యక్రమం, అనంతరం ఎన్టీఆర్ హౌసింగ్‌కు భూమిపూజ చేస్తారు. 12.30గంటలకు పరమసముద్రం కెజిబివిలో విద్యార్థినులతో ముఖాముఖి నిర్వహిస్తారు. అనంతరం సామగుట పల్లికి చేరుకుని విలువల బడి కార్యక్రమం ప్రారంభిస్తారు. ఆపై కుప్పం ఏరియా ఆస్పత్రిలో టాటా డిజిటల్ నెర్వ్ సెంటర్‌ను పరిశీలిస్తారు. అనంతరం కడపల్లి స్వగృహం చేరుకుని అక్కడ శాంతిపురం మండల మహిళా విభాగం నేతలతో సమావేశమవుతారు. అనంతరం ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా కోచింగ్ పొంది డిఎస్సీ 2025లో ఎంపికైన ఉపాధ్యాయులతో మాట్లాడతారు. 21న ఉదయం 10గంటలకు శాంతిపురం మండలం తుమ్మిశి చెరువుకు జలహారతి, అనంతరం నడింపల్లిలో మహిళలతో ముఖాముఖి, మధ్యాహ్నం 1.45గంటలకు రామకుప్పం మండలం విజలాపురం చెరువకు జలహారతి, అనంతరం బళ్ల గ్రామంలో మహిళలతో ముఖాముఖిలో పాల్గొంటారు. 22న ఉదయం 10గంటలకు కుప్పం మండలం కనకనాశమ్మ ఆలయాన్ని సందర్శిస్తారు. మధ్యాహ్నం 3గంటలకు పిఇఎస్ వైద్య కళాశాల ఆడిటోరియంలో ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున పేదలకు

## పరకామణి చోరీపై

# మరో కేసు నమోదుకు టిటిడి నిర్ణయం

## -లోతైన దర్యాప్తులో బాధ్యులపై క్రిమినల్ చర్యలకు బోర్డు తీర్మానం

తిరుమల, నవంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి: వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామికి భక్తులు సమర్పించిన కానుకల లెక్కించే పరకామణిలో 2023లో జరిగిన చోరీ కేసుపై మరోసారి పోలీసులకు ఫిర్యాదు చేయాలని టిటిడి బోర్డు నిర్ణయించింది. ఆ కేసులో లోక్‌అదాలత్ ద్వారా మధ్యవర్తిత్వం నెరిపి రాజీచేయడంలో ప్రధానపాత్ర పోషించినవారిని, రవికుమార్‌ను జైలుకు పంపకుండా కాపాడినవారిని బాధ్యుల్ని పట్టుకుని క్రిమినల్ చర్యలు తీసుకోవాలని తిరుమల పోలీసులకు బోర్డు తీర్మానించింది. ఈ కేసులో ఇప్పటికే కీలక ఫిర్యాదిదారుడు, పూర్వ పరకామణి ఏవిఎస్ఓ వై.సతీశ్‌కుమార్ అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటనపై మంగళవారం హైకోర్టు ధర్మాసనం కూడా ఆందోళన వ్యక్తం చేసింది. అంతేగాక నిందితుడు రవికుమార్‌కు, సాక్షులకు భద్రత కల్పించాలని ఆదేశాలతో సిఐడి ఇప్పుడు ఆ



దిశగా చర్యలు తీసుకోనుంది. మంగళవారం జరిగిన టిటిడి బోర్డు సమావేశంలో పరకామణి చోరీకేసుపై తీవ్రస్థాయిలో చర్చించి తదుపరి చర్యలు తీసుకునేందుకు తీర్మానించడం సంలచనం కలిగిస్తోంది. తిరుమల పరకామణిలో 2023లో జరిగిన అమెరికన్ డాలర్లు చోరీ కేసులో కీలకనిందితుడు సివి రవికుమార్‌ను తప్పించెందెవరు, ఆపై 14కోట్ల రూపాయలు విలువైన ఆస్తులను శ్రీవారికానుకగా ఎందుకు ఇప్పించాలని అనుకున్నారు ,దీనివెనుక ఎవరిపాత్ర ఉందనే కోణంలో విచారణ చేయించేందుకు తిరుమలపోలీసులకు టిటిడి ఫిర్యాదుచేయాలని నిర్ణయించారు. 2023లో చోరీ చేసిన రోజు విధుల్లో ఉన్న పరకామణి డిప్యూటీ ఈఓ , కొందరు సిబ్బందిని, విజిలెన్స్‌ను కూడా బాధ్యుల్ని చేసి తిరిగి విచారణ చేపట్టాలని బోర్డు నిర్ణయించింది. ఇందుకు అవసరమైన సహకారాన్ని తిరుమల పోలీసులకు, సిఐడి అధికారులకు అందించాలని కూడా తీర్మానించారు. దీంతో ఇప్పుడు 2023 చోరీ కేసు కొత్తమలుపులు తిరగనుంది.

# జన గణనతో పాటు కుల గణన

- మైనార్టీలపై దాడుల కట్టడికి చర్యలు
- గాంధీ విగ్రహం ఎదుట సిపిఐ ఆధ్వర్యంలో నిరసన

చిత్తూరుహెల్త్, నవంబర్ 18 ప్రభాతవార్త: జన గణనతో పాటు కుల గణన చేపట్టాలని, దళిత, గిరిజన, క్రిస్టియన్, మైనార్టీలపై జరుగుతున్న దాడులను కట్టడి చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా సిపిఐ కార్యదర్శి నాగరాజు ఆధ్వర్యంలో చిత్తూరు గాంధీ విగ్రహం ఎదుట మంగళవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సిపిఐ కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఎక్కడో ఒకచోట అనునిత్యం దళిత, గిరిజన, క్రిస్టియన్, మైనార్టీలు, మహిళలపై దాడులు జరుగుతున్న ప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకపోవడంతో దాడులు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాని మోడి అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మిక వర్గం ఐక్యంగా పోరాటాలు చేస్తే తప్పా కేంద్ర ప్రభుత్వానికి బుద్ధి రాదన్నారు. జన గణనతో పాటు కుల గణన జరిగితే అన్ని వర్గాల వారికి అన్ని రంగాల్లో రిజర్వేషన్లు రావడానికి అవకాశం వుందన్నారు. దేశంలో మతోన్మాద పాలన సాగుతోందని, మన రాష్ట్రంలో దాదాపు 145 వెనుకబడిన కులాలు వున్నాయని, గత స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు కేటాయించిన స్థానాలు తగ్గించడం వల్ల వేల సంఖ్యలో స్థానిక సంస్థల పదవులు బీసీలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు శివారెడ్డి, గోపినాథ్, మణి, దాసరి చంద్ర, విజయ్‌కుమార్, రఘు, గజేంద్రబాబు, బాలాజీరావు, జమీలాబి, కోమల, దేవయాని, కవితారెడ్డి, కుమారి, బాబు, రఫీ, చాంద్‌భాషా, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## రైతుల గోడు తహసీల్దార్‌కు పట్టదా..

యర్రావారిపాలెం, నవంబర్ 18, ప్రభాతవార్త:



మండల రెవెన్యూ అధికారులు రైతుల గోడు పట్టించుకున్న పాపాన పోలేదని అన్నదాతలు వాపోతు న్నారు. తహసీల్దార్ కార్యాలయంలో సమస్యలు పరిష్కరిస్తున్నారా లేదా తెలియడం లేదు. తూతూ మంత్రంగా ప్రతి సోమవారం గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. క్షేత్ర స్థాయిలో సమస్యలకి పరిష్కారం లభించకపోవడంతో తిరుపతిలో జరిగే గ్రీవెన్స్ డేకు కూడా ప్రజలు అర్జీలు ఇస్తున్నారు. వాటిని పట్టించుకుంటున్నారా లేక సంతకాలు పెట్టించి పంపిస్తున్నారో ఏమో కానీ చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని చేపట్టిన రెవెన్యూ సదస్సులో రైతులు, ప్రజలు వారి సమస్యలను తెలుపుకు నేందుకు తండోప తండాలుగా తరలి వచ్చారు. అధికారులను అక్కడే కూర్చో పెట్టి రైతులకు సంధించిన రికార్డులు పరిశీలించడంతో తహసీల్దార్‌కార్యాలయం సిబ్బంది ఎంత మాత్రం పని చేస్తున్నారో తెలుస్తుంది.

## నూతన అవిష్కరణకు వేదికగా అపోలో టార్ ఐజిఎం-2025

చిత్తూరు, నవంబర్ 18 ప్రభాతవార్త:



యువ పరిశోధకుల్లో శాస్త్రీయ ఆవిష్కరణల పట్ల ఆసక్తిని పెంపొందించే లక్ష్యంతో చేపట్టిన పరిశోధన-ఇన్నోవేషన్ మహో త్సవం టార్‌ఐజిఎం-2025 మంగళవారం మురకంబట్టులోని అపోలో నాలెడ్జ్ సిటీలో ఘనంగా నిర్వహించారు. ఏఐఎంఎస్‌ఆర్- అపోలో యూనివర్సిటీ సంయుక్తంగా నిర్వహించిన ఈ వార్షిక ఉత్సవం కొత్త ఆలోచనలను వెలికితీసి వాటిని శాస్త్రీయ పరిష్కారాలుగా మార్చే వేదికగా నిలిచి యువతలో పరిశోధనా స్ఫూర్తిని మరింత బలోపేతం చేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన అపోలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ వినోధ్‌భట్ జ్యోతి ప్రజ్వలన చేసి టార్ ఐజిఎం-2025ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశోధనలే విశ్వవిద్యాలయ ప్రతిష్టకు ఆధారమైన మూలస్తంభాలని పబ్లికేషన్ ఆధారిత పరిశోధనలు విద్యానాణ్యతను మరింత పెంచుతాయన్నారు. టార్ ఐజిఎం వంటి వేదికలు విద్యార్థులకు పరిశోధనపై ఆసక్తి, ప్రేరణ కల్గిస్తాయన్నారు. అపోలో నాలెడ్జ్ సిఇఒ శివరామకృష్ణన్ వర్చువల్‌గా మాట్లాడుతూ విద్యార్థుల్లో కొత్త ఆలోచనలు, ఇన్నోవేషన్స్ పెంపొందించడానికి అపోలో నాలెడ్జ్ నిరంతరం ప్రోత్సహిస్తుందన్నారు. ఏఐఎంఎస్‌ఆర్ అసోసియేట్ డీన్ డాక్టర్ ఉష ఆడిగ మాట్లాడుతూ టార్ ఐజిఎం-2025 లక్ష్యాలు, ప్రాధాన్యతను వివరించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.పోతరాజు, ఏఐఎంఎస్‌ఆర్ డీన్ డాక్టర్ అల్ఫ్రెడ్ జె.ఆగస్టిన్, అసిస్టెంట్ డీన్ డాక్టర్ రమ్యా రామకృష్ణన్, టార్ ఐజిఎం-2025 ఆర్గనైజింగ్ ఛైర్‌పర్సన్ డాక్టర్ రమ్యా ఆర్, ఫార్మకాలజీ విభాగాపతి డాక్టర్ సచిదానంద ఆడిగ, పార్మకాలజీ ప్రొఫెసర్ డాక్టర్ దొరబాబు, తిరుపతి క్లినికల్ ఫార్మకాలజిస్ట్ డాక్టర్ అరుణ, అధ్యాపకులు, శాస్త్రవేత్తలు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌చే వికలాంగులకు వినికిడి యంత్రాలు పంపిణీ

చిత్తూరు, నవంబర్ 18 ప్రభాతవార్త:



చిత్తూరు జ్యోతిరావు పూలే బీసీ భవన్‌లో దీన్‌దయాళ్ శ్రావణ ఫౌండేషన్, నేషనల్ హెల్త్ మిషన్, ఆర్‌బిఎస్‌కె, ఎన్‌సిపిసిడి, ఎన్‌సిడిల ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ సుమిత్‌కుమార్ విక లాంగులకు వినికిడి యంత్రాలు పంపిణీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ వికలాం గులకు వినికిడి యంత్రాల పంపిణీ కోసం ఈ నెల 25వ తేదీ వరకు జిల్లా వ్యాప్తం గా వికలాంగుల కోసం 8 క్యాంపులు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి వికలాంగుడు ఉచితంగా పరికరాలు పొందాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధారాణి, సాంఘీక సంక్షేమశాఖ జాయింట్ డైరెక్టర్ విక్రమ్‌రెడ్డి, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సిఆర్ రాజన్, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు తండ్రి గురజాల చెన్నకేశవులు నాయుడు, డిడిఎస్‌ఎఫ్ ఛైర్మన్ రేగుల రామాంజులు, బిజెపి నాయకులు బిఎం లక్ష్మీనారాయణ, ఎస్‌బియు కెమికల్ మార్కెటింగ్ హెడ్ తపాన్ సర్కార్. సౌత్ రీజినల్ హెచ్‌ఆర్ శ్రీరామన్, చిత్తూరు ప్లాంట్ హెడ్ ఎ.భువనచందర్, సీనియర్ మేనేజర్ నవనీత కృష్ణన్ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సమస్యల పరిష్కార వేదికకు విశేష స్పందన

**- ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయం- ఎమ్మెల్యే నాని**

యర్రావారిపాలెం, నవంబర్ 18, ప్రభాతవార్త:



యర్రావారిపాలెం మండల కేంద్రంలో చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి నాని తహసీల్దార్ కార్యాలయంలో చేపట్టిన రెవెన్యూ సమస్యల పరిష్కార వేదికకు విశేష స్పందన లభించింది. రైతులు వర్షాన్ని సైతం లెక్క చేయ కుండా తమ సమస్యలను ఎమ్మెల్యేకు తెలుపుకోవడానికి పెద్ద ఎత్తన తరలి వచ్చారు. భూ సమస్యలపై అర్జీలు వెల్లువెత్తాయి. రైతులకు సంబంధించిన భూముల ఆన్ లైన్ సమస్యలు, దారి సమస్యలు, మ్యుటేషన్ సమస్యలపై ఎక్కువ అర్జీలు సమర్పించారు. అధికారులను దగ్గర ఉంచుకొని రికార్డులను పరిశీలించి అక్కడికక్కడే పలు సమస్యలను ఎమ్మెల్యే పరిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయం అన్నారు. ప్రజలు, రైతులు వారి పనులను వదులుకొని కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని అన్నారు. మండలంలో సుమారు 250 సమస్యలకు పైగా అర్జీలు వచ్చాయని, వీలైనంత త్వరగా వీటిని పరిష్కారం చూపుతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## రైతుల అభ్యున్నతికి సహకార సంఘాల ఏర్పాటు : ఛైర్మన్

గంగాధర నెల్లూరు నవంబర్ 18 ప్రభాత వార్త:

సహకార సంఘాల వారోత్సవాలలో భాగంగా మంగళవారం ఉదయం మండల కేంద్రంలోని పిఎసి ఎస్ కార్యాలయం ఆవరణలో సహకార సంఘ ఛైర్మెన్ మోహన్ నాయుడు పతాకాన్ని ఎగురవేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఆయన మాట్లాడుతూ దిన దిన అభివృద్ధి చెంది ప్రస్తుతం హౌసింగ్ లోన్ గోల్డ్ లన్ క్రాప్ లోన్ వంటి పలు రకాలైన రుణాలను సకాలంలో అందించి రైతులకు భరోసా కల్పిస్తున్నదని, దీనిని రైతులకు సద్వినియోగం చేసుకొని లబ్ది పొంది తిరిగి సకాలంలో వాయిదా ప్రకారం చెల్లించి సహకార సంఘాల అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు. వారోత్సవాల వేడుకలలో సంఘ డైరెక్టర్‌లు ఇమ్మానుయేల్ జ్యోతి యాదవ్ సహకార సంఘ సిబ్బంది సుధాకర్ గోమతి విజయ్ కుమార్ రెడ్డి చంద్రశేఖర్ మునస్వామి బాబు హరి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా బాలబాలికల కబడ్డీ జట్ల ఎంపిక

చౌడేపల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త

మండలంలోని పంచాయతీ కేంద్రం పుదిపట్ల ఉన్నతపాఠశాల ఆవరణంలో అండర్-17 జిల్లా బాల, బాలికల జట్లను ఎంపిక చేసారు. జిల్లాలోని 7డివిజన్లకు చెందిన బాల, బాలికలు 7టీములుగా పోటీపడ్డారు. కబడ్డీ జట్ల ఎంపికలో పోటాపోటీగా పోరాడారు. ఈక్రమంలో బాలికలు, బాలుర జట్లను ఎంపిక చేసారు. వీరు ఈనెల 21నుంచి 23వరకు కర్నూలులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా నుంచి పాల్గొంటారని పిడి రాజేంద్ర, ఎంఇఒ కేశవరెడ్డిలు తెలిపారు.

## వృద్ధులు వికలాంగులకు సహాయక పరికరాల గుర్తింపు రిజిస్ట్రేషన్

సదుం నవంబర్ 18 ప్రభాతవార్త

వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులకు అవసరమైన సహాయ పరికరాల పంపిణీ కోసం ఈనెల 23వ తేదీ ఆదివారం సదుం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రత్యేక గుర్తింపు-రిజిస్ట్రేషన్ శిబిరం నిర్వహించబడుతుందనీ ఎంపీడీవో రాధా రాణి తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరియు ఎఏఎల్‌ఐఎంసీవో సంయుక్త ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ శిబిరంలో అర్హులైన లబ్ధిదారులు తప్పనిసరిగా హాజరై సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే క్రీడా ప్రతిభావంతులు

సదుం, నవంబర్ :18 ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు క్రీడలలో ప్రతిభావంతులుగా రాణిస్తున్నారని సదుం జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సుబ్రహ్మణ్యం తెలిపారు. పుంగనూరు మండలం పుదిపట్ల జిల్లా ప్రస్తుత ఉన్నత పాఠశాలలో జరిగిన అండర్ 17క్రీడలలో కబడ్డీ పోటీలలో సదుం పాఠశాలకు చెందిన వి. ధరణిధర్ జి. మహేంద్ర, సుజిత్ రాష్ట్ర కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. వీరితోపాటు ధర్మేంద్ర బాలుర విభాగంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు .వీరికి శిక్షణ ఇచ్చిన భాస్కర్, నౌ షాద్ అలీలు క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు.

## ఉద్యోగులకు అండగా కూటమి ప్రభుత్వం

**- ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్**



కుప్పం, నవంబర్ 18 ప్రభాతవార్త సిఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఉద్యోగులకు అండగా ఉంటోందని ప్రభుత్వ విప్, కడ పిఎసి ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. మంగళవారం కుప్పం నియోజకవర్గంలో పదోన్నతులు పొందిన 124మంది మినీ అంగన్‌వాడీ కార్యకర్తలకు మెయిన్ అంగన్‌వాడీ కార్యకర్తలుగా నియామక పత్రాలను రాష్ట్ర ప్రభుత్వం కడ కార్యాలయంలో ప్రభుత్వ విప్, కడ పిఎసి ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నంలు పదోన్నతి పత్రాలను అందించారు. ఈసందర్భంగా డా॥ కంచర్ల మాట్లాడుతూ గతంలో ఏడువేలు వస్తున్న వేతనం ప్రస్తుతం పదోన్నతితో 11,500రూ.లకుచేరిందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించి ప్రభుత్వానికి మంచిపేరు తేవాలని సూచించారు. కార్యక్రమంలో ఎపిఐఐసి డైరెక్టర్ ప్రేమ్‌కుమార్, కడ సభ్యులు రాజ్‌కుమార్, సుగుణమ్మ, మాజీ ఎంపిపి డా॥వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అశోక అచీవర్స్ అవార్డు గ్రహీతకు సత్కారం

కుప్పం, నవంబర్ 18 ప్రభాతవార్త



బెంగళూరులో అశోకా గ్రూప్ ఆఫ్ కంపెనీ నిర్వహించిన అచీవర్స్ అవార్డును స్థానిక హాకింగ్ స్కూల్ ప్రిన్సిపాల్ షబీ ్బర్ అందుకున్నారు. విద్యాబోధనలో ప్రావీణ్యం కలిగిన వారి ఎంపికకు రెండువందల పాఠశాలల ప్రముఖులు, ప్రతినిధులు హాజరు అయ్యారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ షబ్బీర్‌ను మంగళవారం స్కూల్ ఛైర్మన్ హఫీజ్ ఘనంగా సత్కరించారు. మరింత ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలోడైరెక్టర్ రఫీక్, వైస్ ప్రిన్సిపాల్ అరుణాసింగ్ చౌహాన్, కోఆర్డినేటర్ నదియా, విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్పోరేషన్ డైరెక్టర్ మణికి నేతలచే సన్మానం

కుప్పం, నవంబర్ 18 ప్రభాతవార్త



రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్‌డైరెక్టర్‌గా నియమితులైన చెక్కునత్తం మణిని తెదేపా నేతలు ఘనంగా సత్కరించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో కార్యక్రమం జరిగింది. మాజీ ఎంపిపి సాంబశివ ం, టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్, సర్పంచ్ సంతోష్, నేతలు హైదర్ వలీ, విభూషణ్, వేడి, మనోహర్, నాగరాజు, సుబ్రమణి, కృష్ణమూర్తి, బీరప్ప పాల్గొన్నారు.

## గ్రంథాలయాల్లో విద్యార్థులకు పోటీలు

కుప్పం/శాంతిపురం, నవంబర్ 18 ప్రభాతవార్త

జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని మంగళవారం కుప్పం, శాంతిపురంలోని గ్రంథాలయాల్లో విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించారు. కలరింగ్, వర్డ్‌సెర్చ్, గ్రామర్ టెస్ట్, మేథాశక్తి తదితర పోటీలు నిర్వహించారు. కార్యక్రమాల్లో గ్రంథాలయ అధికారులు సత్యవాణి, సుభాషిణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేతలు..కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి

**- మండల టిడిపి అధ్యక్షుడు ఉదయ్‌కుమార్**



శాంతిపురం, నవంబర్ 18 ప్రభాతవార్త మండలంలో పార్టీ నేతలు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి పార్టీని బలో పేతం చేయాలని టిడిపి మండల అధ్యక్షుడు ఉదయ్‌కు మార్‌నాయుడు కోరారు. మంగళవారం కెనమాకుల పల్లిలో జరిగిన సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సిఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో అన్ని పంచాయతీల్లో సమావేశాలు జరుపుతున్నట్లు చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లో తీసుకెళ్లాలన్నారు. స్థానిక ఎన్నికల్లో గెలుపుకు కృషి చేయాలన్నారు. నేతలు జనార్ధనరెడ్డి, విశ్వనాథనాయుడు, ఎల్.జయరాంరెడ్డి, రమేష్, శివ, రాజు, గోవిందరాజులు, కోదండప్ప, రాధాకృష్ణ, కేశవులు, బాలమురుగన్, శ్యామలమ్మ, హేమ పాల్గొన్నారు.

## అలిమ్కోచే పరికరాల గుర్తింపు శిబిరం

శాంతిపురం, నవంబర్ 18 ప్రభాతవార్త



అలిమ్కో సంస్థద్వారా ఈనెల 26న మఠం హైస్కూల్‌లో దివ్యాంగులు, వృద్ధపౌరులకు సహాయక పరికరాల గుర్తింపు శిబిరం జరుగుతుందని ఎంపిడిఒ పిఆర్ కుమార్ తెలిపారు. వాకింగ్, లోగ్ స్టిక్స్, వీల్ ఛెయిర్లు, ట్రైసైకిళ్లు తదితరపరికరాలకై ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఆధార్, రేషన్‌కార్డు, వైద్యధృవీకరణ పత్రం, ఫోటోలు, మొబైల్ ఫోన్ నెంబర్లను తీసుకురావాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో ఎపిఎం శ్రీనివాస్, వెలుగు సిబ్బంది, కార్యదర్శులు పాల్గొన్నారు.

## రైతులు ఇ- పంట నమోదు చేసుకోవాలి

రామకుప్పం, నవంబర్ 18 ప్రభాతవార్త

రైతులు సాగుచేస్తున్న పంటలను రైతు సేవా కేంద్రాల్లో ఇ - పంట నమోదు చేసుకోవాలని టిడిపి మండల మాజీ అధ్యక్షుడు ఆనందరెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జ్ రవిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం బందార్లపల్లి సచివాలయంలో రైతులతో సమావేశం అయ్యారు. ఇ - పంట నమోదుతో నష్టపరిహారం , వడ్డీ లేని రుణాలు, భీమా, పంట ఉత్పత్తుల కొనుగోలుకు వీలుంటుందన్నారు. కార్యక్రమంలో పెరుమాళ్, రమేష్‌రెడ్డి, రంగారెడ్డి, మురళీమోహన్, గిరి, బాలసుబ్రమణ్యం, మోహన్‌బాబు, మధు పాల్గొన్నారు.

## కార్యకర్తలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

పెద్దపంజాణి, నవంబర్ 18 ప్రభాతవార్త

మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ మండలంలో పార్టీ కార్యకర్తలను, వారి కుటుంబాలను పరామర్శించారు. నిడిగుంట గ్రామ సర్పంచ్ దేవసేనమ్మ తనయుడు అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్ద కలసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం అమ్మరాజు పల్లిలో మరణించిన రమణాచారి సతీమణి మృతదేహానికి నివాళులు అర్పించారు. అనంతరం వైఎస్సార్సీ నేతరెడ్డెప్పరెడ్డి కుమార్తె వివాహ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## కార్తికేయుడికి విశేష పూజలు



పెనుమూరు, నవంబర్ 18 ప్రభాతవార్త: కార్తీక నెల మంగళవారం పురస్కరించుకుని పెనుమూరులోని కన్నికుల కొండపై వెలసివున్న సుబ్రమణ్యస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు గుంటూరు తారకరామ శర్మ, శివరామ శర్మలు వేద మంత్రోచ్చారణలతో స్వామివారి మూలవిరాట్‌కు పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామి వారిని పూలతో అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఆలయ ఆవరణలో మహిళలు పిండి దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ అభిషేకాలకు ఉభయదారులుగా పూతలపట్టు మండలం నారాయణరెడ్డి పల్లెకు చెందిన గోపినాథ్‌రెడ్డి, శ్రీలత దంపతులు, పెనుమూరు మండలం గొడుగుమానుపల్లెకు చెందిన సోమశేఖర్, సరస్వతి దంపతులు, పూతలపట్టు మండలం వేనుతనపల్లికి చెందిన అశోక్ కుటుంబసభ్యులు, పంటపల్లికి చెందిన యశ్వంత్ కుటుంబసభ్యులు, అడవిపల్లికి చెందిన చంద్రశేఖర్, కల్పన దంపతులు వ్యవహరించారు. అనంతరం అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## నేడు ఉచిత వినికిడి పరికరాల నమోదు కార్యక్రమం

కుప్పం, నవంబర్ 18 ప్రభాతవార్త

సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో కుప్పం ప్రాంత ప్రజల సౌకర్యార్థం బుధవారం కుప్పం ఏరియా ఆస్పత్రిలో దీన్‌దయాళ్ శ్రవణ ఫౌండేషన్ అధ్వర్యంలో ఉచిత వినికిడి పరికరాల నమోదు కార్యక్రమం నిర్వహిస్తారు. శిబిరంకు హాజరయ్యే వినికిడి సమస్య కలిగిన వారు ఆధార్, రేషన్‌కార్డు, రెండు ఫోటోలు, వైద్యుల రిపోర్ట్, ఆడియో మెట్రి టెస్టింగ్ రిపోర్టులు తమవెంట తీసుకురావాల్సి ఉంటుంది.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## కుప్పంలో నారా భువనమ్మ పర్యటన జయప్రదం చేయాలి

**- ఎమ్మెల్సీ డా॥ కంచర్ల**



కుప్పం, నవంబర్ 18 ప్రభాతవార్త సిఎం చంద్రబాబునాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరమ్మ కుప్పం పర్యటన విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్, కడ పిఎసి ఛైర్మన్‌డా॥ కంచర్ల శ్రీకా ంత్ కోరారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నారా భువనమ్మ ఇది వరకే కుప్పంలో ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున చేపట్టిన సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారన్నారు. ఎన్నికలకు ముందే కుప్పంలో ఎన్టీఆర్ సంజీవని ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించి పేదలకు ఉచిత వైద్యసేవలు అందిస్తున్నారన్నారు. కోవిడ్ సమయంలో సైతం ట్రస్ట్ తరపున సహాయ సహకారాలు అందించారన్నారు. ట్రస్ట్ ద్వారా మహిళల అభ్యున్నతికి చర్యలు చేపడుతూ వారికి ఉచిత కుట్టుశిక్షణతో పాటు కుట్లు, అల్లికల్లో శిక్షణ ఇప్పించి ఉచితంగా కుట్టుమిషన్లు అందిస్తున్నారన్నారు. ట్రస్ట్ ద్వారా చిరు వ్యాపారులకు తోపుడుబళ్లు, దివ్యాంగులకు ట్రై సైకిళ్లు ఇవ్వడంతో పాటు ఉచిత డిఎస్సీ శిక్షణ ఇప్పించారన్నారు. 9లక్షల విలువ చేసే మెటీరియల్ అందించారన్నారు. సమావేశంలో ముని స్పల్‌ఛైర్మన్ సెల్వరాజ్, కడ సభ్యులు రాజ్‌కుమార్, వెంకటేష్, నేతలు చెక్కునత్తం మణి, ప్రశాంత్, సంతోష్, వేడి, గిరి, సుబ్బు పాల్గొన్నారు.

## గణనాధుని సన్నిధిలో రాజ్యసభ సభ్యులు మాధవరావు

కాణిపాకం, నవంబర్ 18 ప్రభాతవార్త:



రాజ్యసభ సభ్యులు డాక్టర్ అజిత్ మాధవరావు గోపచడే మంగళవారం సతీసమేతంగా కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. వేదమంపడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరిండెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాలాజీనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## సమర్ధవంతంగా వ్యర్థాల నిర్వహణ

చిత్తూరుహెల్త్, నవంబర్ 18 ప్రభాతవార్త:

స్వచ్ఛ చిత్తూరు కోసం వ్యర్థాల నిర్వహణను సమర్ధవంతంగా నిర్వహించాలని మున్సిపల్ అసిస్టెంట్ కమీషనర్ అమినేని ప్రసాద్ అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్, ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ వారితో మున్సిపల్ కార్పొరేషన్‌లోని వార్డు అమినిటీ, సంక్షేమ, శానిటేషన్ అండ్ ఎన్విరాన్‌మెంట్ కార్యదర్శులకు మంగళవారం స్కిల్ డెవలప్‌మెంట్‌పై ఒక రోజు శిక్షణా కార్యక్రమం జరిగింది. అసిస్టెంట్ కమీషనర్ మాట్లాడుతూ ఘన వ్యర్థాల నిర్వహణలో నైపుణ్యం పెంపొందించుకోవాలన్నారు. తడి, పొడి వ్యర్థాలను సక్రమంగా ప్రాసెస్ చేసి సంపదగా మార్చాలన్నారు. మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ లోకేష్ మాట్లాడుతూ ఎస్‌డబ్ల్యు బల్క్ వేస్ట్ జనరేటర్స్, వేస్ట్ ప్రాసెసింగ్ టెక్నాలజీ, ఎంఎస్ డబ్ల్యు రూల్స్-2016 తదితర విషయాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ రిసోర్స్ పర్సన్ డాక్టర్ శ్రీనివాస్ వార్డు కార్యదర్శులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ వెంకటరామిరెడ్డి, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

## వ్యాసరచన పోటీల్లో లాస్య అద్భుత ప్రతిభ

చిత్తూరురూరల్, నవంబరు 18 ప్రభాతవార్త:



శ్రీసత్యసాయి బాబా శతవర్ష జన్మదినోత్సవ వేడుకల్లో భాగంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో జిల్లా ప్రభుత్వ ఉన్నతపాఠశాల విద్యార్థిని ఎన్ లాస్య 'డ్యూటీ ఈజ్ గాడ్'అంశంపై రాసిన వ్యాసానికి జిల్లాస్థాయిలో ప్రథమ బహుమతి, రాష్ట్ర స్థాయిలో తృతీయ బహుమతి సాధించినట్లు సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షులు ఎస్.మధుసూదనం తెలిపారు. స్వామి జన్మదినోత్సవం నవంబరు 23న సత్యసాయి మందిరంలో బహుమతులు ప్రదానం చేయనున్నట్లు పేర్కొన్నారు.

## ఎమ్మెల్యేచే సచివాలయాల ఆకస్మిక తనిఖీ

తవణంపల్లె, నవంబర్ 18 ప్రభాతవార్త:



మండలంలోని పలు సచివాలయాలను పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తవణంపల్లె, కె.పట్నం గ్రామ సచివాలయాలను తనిఖీ చేశారు. ఆయా సచివాలయాల్లో సిబ్బంది హాజరుపట్టీ, రికార్డులు పరిశీలించారు. సచివాలయంలో సిబ్బంది పనితీరు పట్ల ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేశారు. హాజరుపట్టీలో సిబ్బంది సంతకం చేయకపోవడం పట్ల ఆ గ్రహం వ్యక్తం చేశారు. అలాగే కె.పట్నం సచివాలయ సిబ్బంది పనితీరు సక్రమంగా లేదంటూ గ్రామస్థులు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. అలాగే సచివాలయ పరిధిలో పారిశుద్యం, ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను అడిగి తెలుసుకున్నారు. ఇదిలా వుండగా మండలంలోని ఎగువ మత్యంలో వెలసిన శ్రీఅభయ ఆంజనేయస్వామివారిని ఎమ్మెల్యే మురళీమోహన్ దర్శించుకున్నారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు వెంకటేశ్వర చౌదరి, క్లస్టర్ ఇన్‌చార్జి ప్రవీణ్, ఎంపీడీఓ హరిప్రసాద్‌రెడ్డి, ఈఓపీఆర్డీ రాజశేఖర్‌లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## మామిడి రైతుల బిల్లుల చెల్లింపుపై చర్చలు అసంపూర్ణం

**- మామిడి రైతు సంఘ జిల్లా అధ్యక్షుడు మునీశ్వర్‌రెడ్డి**



చిత్తూరురూరల్, నవంబరు 18 ప్రభాతవార్త:

జిల్లా కేంద్రంలో తోతాపురి మామిడి రైతులకు కేజీ 8 రూపాయల బిల్లుల బకాయిల చెల్లింపుపై సోమవారం జిల్లా అధికారం యంత్రాంగం, ప్రభుత్వ పెద్దలు, గుజ్జుపరిశ్రమలు జరిపిన చర్చలు అసంపూర్తిగా వున్నాయని మామిడి రైతు సంఘ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మునీశ్వరరెడ్డి, బంగారుమురళిలు ఒక ప్రకటనలో తెలిపారు. మామిడి రైతుల కుటుంబాలకు సంబంధించి అమూల్యమైన సమయాన్ని కేటాయించి చర్చించడం హర్షించదగ్గ విషయమే కానీ చర్చలు పూర్తి చేసి నిర్దిష్టమైన ప్రకటన చేసి వుంటే బాగుండేదని పేర్కొన్నారు. గుజ్జుపరిశ్రమలు మామిడి రైతులకు చెల్లించాల్సిన బకాయిలను చెల్లించడంలో జాప్యం చేస్తున్నాయనీ, ప్రభుత్వం తోతాపురి మామిడి కేజీ రూ.8 చెల్లింపుపై స్పష్టమైన ప్రకటన ఇవ్వాలనీ, ఇప్పటివరకు రూ.8 కంటే తక్కువ రేటుతో బిల్లులు ఇచ్చిన ర్యాంపులు, గుజ్జుపరిశ్రమలు మిగిలిన బకాయి మొత్తాలను రైతులకు అందేటట్లు చర్యలు తీసుకోవాలని కోరారు.

## నవధాన్యాల కిట్లు తయారీ

కల్లూరు, నవంబర్ 18, ప్రభాతవార్త

పులిచెర్ల మండలం కల్లూరు ఆర్‌ఎస్‌కెలో నవధాన్యాలు కిట్టు తయారు చేయడం జరిగిందని జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ వాసు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ నవధాన్యాల కిట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. నవధాన్యాల సాగు ఇప్పుడు వర్షాలు పడుతున్నందువలన రైతులు నవధా న్యాలు వేసుకోవాలని సూచించారు. భూమిలో చల్లడం వల్ల భూమి సారవంతంగా ఏర్పడుతుందన్నారు. పశువులకి మేతగా కూడా ఉపయోగించు కోవచ్చు జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ అన్నారు. కిట్టు ధర 650 ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసి నవీన్, ఐసీటీ పవన్, ఎన్‌ఎఫ్‌ఎంటి రమేష్, ఎల్.2 ముని చంద్ర, ఐసిఆర్‌పి సుమిత్ర రెడ్డి వాణి, శ్రీనివాసులు రెడ్డి, రైతులు ఆర్. వెంకటస్వామి పాల్గొన్నారు.

## రైతు బాంధవుడు సిఎం చంద్రబాబు : ఎంసి ఛైర్మన్

కుప్పం, నవంబర్ 18 ప్రభాతవార్త



రైతు బాంధవుడు సిఎం చంద్రబాబు నాయుడు అని కుప్పం ఎఎంసి ఛైర్మన్ జిఎం రాజు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎఎంసి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కుప్పం ప్రాంతానికి కృష్ణాజలాలు తీసుకొచ్చిన అపర భగీరధుడు సిఎం అని కృతజ్ఞతలు తెలిపారు. కుప్పం రైతులకు ఎంతో మేలు కలిగించారన్నారు. అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగ ంగా కుప్పంలో 36473మంది రైతులకు 20కోట్ల మేర లబ్ధి కలుగుతోందన్నారు. బుధవారం జరిగే కార్యక్రమంకు రైతుల కోసం ప్రత్యేక స్క్రీన్ ఏర్పాటుచేశామన్నారు. రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో మార్కెట్‌యార్డ్‌లో జరిగే కార్యక్రమంకు హాజరు కావాలని కోరారు. సమావేశంలో ఎంసి డైరెక్టర్లు పాల్గొన్నారు.

## అంటువ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి : మోనా

చౌడేపల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త : అంటువ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలని మండల వైద్యాధికారి మోనా అన్నారు. మారుతున్న వాతావరణానికి అనుగుణంగా వ్యాధుల్లోనూ మార్పు వస్తోందన్నారు. వ్యాధులు రాకముందే జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జబ్బుచేసినప్పుడు వెంటనే దగ్గర్లోని ఆరోగ్య కేంద్రంలో చూపించుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని రకాల పరీక్షలు చేస్తారనీ, సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# తిరుపతి డివిజన్

## ఘనంగా ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్‌లో...ప్రపంచ ప్రీమేచ్యూర్ దినోత్సవం



తిరుపతి హెల్త్, నవంబర్ 18 ప్రభాతవార్త: ప్రపంచ ప్రీమేచ్యూర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని, ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్‌లో అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చారు. అకాలంలో పుట్టిన శిశువుల సంరక్షణ, వారి ఆరోగ్య సమస్యలు, తల్లిదండ్రులకు అవసరమైన మార్గదర్శకత వంటి అంశాలపై వైద్యులు విలువైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమానికి నీయోనేటల్ కేర్ పొందిన చిన్నారులు, వారి కుటుంబ సభ్యులు హాజరై అనుభవాలను పంచుకున్నారు. నీయోనాటాలజిస్ట్ డా. ఎం.కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రీమేచ్యూర్ బేబీలకు ప్రత్యేక చికిత్స మరియు సమగ్ర వైద్య సంరక్షణ అత్యంత అవసరం ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్‌లో లెవెల్ 3ఎంఐసియు, అత్యాధునిక వెంటిలేటర్లు, సిపిఏపి, హెచ్ఎఫ్ఓవి, టిపిఎన్ వంటి సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. అలాగే, అత్యవసర పరిస్థితుల్లో ఎక్కడినుండైనా ప్రీమేచ్యూర్, న్యూ బార్న్‌లను సురక్షితంగా ఎన్ఐసియుకి తరలించేందుకు ప్రత్యేక నీయోనేటల్ ట్రాన్స్‌పోర్ట్ అంబులెన్స్ సేవ కూడా అందుబాటులో ఉంది అన్నారు. నీయోనాటాలజిస్ట్, డా.లతీష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రీమేచ్యూర్ శిశువులలో శ్వాస కోశ సమస్యలు, తక్కువ బరువు, ఉష్ణోగ్రత నియంత్రణ లోపాలు, ఇన్ఫెక్షన్ల ముప్పు ఎక్కువగా ఉంటాయి. మా ఎన్ఐసియులో ప్రతి శిశువుకు వ్యక్తిగతంగా నిరంతర మానిటరింగ్, వెంటిలేటరీ సపోర్ట్, పోషణ, హై స్టాండర్డ్ ఇన్ఫెక్షన్ కంట్రోల్ ప్రాక్టీసెస్ అందుబాటులో ఉన్నాయి. తల్లిదండ్రులకు శిశువుల సంరక్షణపై అవగాహన కల్పించడం, ముఖ్యంగా బ్రెస్ట్ ఫీడింగ్, కంగారూ మదర్ కేర్‌ను ప్రోత్సహించడం మా ప్రధాన బాధ్యత. ప్రీమేచ్యూర్ బేబీల జీవనశాతం మెరుగు పడటానికి కుటుంబ సహకారం కూడా అంతే ముఖ్యం అన్నారు. చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ డా. శ్రీధర్ ముని మాట్లాడుతూ మదర్ చైల్డ్ కేర్ సేవలలో ఉన్నత ప్రమాణా లను కొనసాగిస్తూ, ప్రీమేచ్యూర్ బేబీల ఆరోగ్య సంరక్షణలో మా ఆస్పత్రి కీలక పాత్ర పోషిస్తోంది. అధునాతన సదుపాయాలు, అనుభవజ్ఞులైన వైద్యులు, నర్సింగ్ టీమ్ ఇవి అన్నీ కలిసి అత్యుత్తమ ఫలితాలను అందించడానికి సహాయపడుతు న్నాయి. ముఖ్యంగా అత్యున్నత నాణ్యతను, అందుబాటులో ఉండే వ్యయంతో లోకాస్ట్ హై క్వాలిటీ సేవలను అందించడం మా ప్రధాన లక్ష్యం. ప్రజలకు చేరువైన ధరల్లో ప్రీమేచ్యూర్ బేబీలకు కావాల్సిన అన్ని సదుపాయాలు ఒకేచోట అందుబాటులో ఉన్నాయంటే అది మా గర్వకారణం అని తెలిపారు. కార్యక్రమానికి వచ్చిన తల్లిదండ్రులు తమ ప్రీమేచ్యూర్ బేబీలు ఎలా ఆరోగ్యంగా ఎదిగారో భావోద్వేగంతో పంచుకున్నారు. వైద్యులు కంగారు మదర్ కేర్ గురించి సులభమైన భాషలో వివరించారు. తల్లి లేదా తండ్రి శిశువును తన ఛాతీపై చర్మానికి చర్మం తాకేలా పట్టుకోవడం వల్ల శిశువుకు వేడి, భద్రత, శ్వాస నియంత్రణ, బరువు పెరగడం వంటి అనేక ప్రయోజనాలు లభిస్తాయి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీడియాట్రిషన్ డా. అనంత్, గైనకాలజిస్ట్ డా. నిహారిక, లాక్టేషన్ కౌన్సిలర్ మదర్ డా. కనిష్క చైల్డ్ డిపార్ట్‌మెంట్ బృందం పాల్గొన్నారు.

## నేడు ఆర్జిత సేవలు రద్దు

శ్రీకాళహస్తి, నవంబర్ 18 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో బుధవారం రాహుకేతుదోష నివారణ పూజలు మినహా అన్ని ఆర్జిత సేవలను రద్దు చేసినట్లు అష్టోత్తరశత కలశాభిషేకం, బిల్వ నిమజ్జనం, స్వర్ణమ్మకు సమర్పించే కార్యక్రమాలు నిర్వహించబడుతుంది కాబట్టి ఇతర సేవలు రద్దు చేసినట్లు దేవస్థానం ఓ ప్రకటనలో తెలిపారు.

## ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు అద్భుత విజయాలు



తిరుపతి క్రీడ, నవంబర్ 18 ప్రభాతవార్త: ఎస్వీ యూనివర్సిటీ, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్ కళాశాల గేమ్స్ అండ్ స్పోర్ట్స్ పోటీల్లో ఎస్వీ ఆర్ట్స్ కళాశాల (ఆటానమస్), టిటిడి, తిరుపతి అద్భుత విజ యాలు సాధించింది. ఎస్వీ ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు మూడు విభాగాల్లో విజయం సాధించి ఓవరాల్ ఛాంపియన్షిప్ కైవసం చేసుకున్నారు. గేమ్స్ విభాగంలో అగ్రస్థానం దక్కించుకొని రూ. 30,000 నగదు బహుమతిని, అథ్లెటిక్స్ విభాగంలో జాయింట్ ఛాంపియన్షిప్ సాధించి రూ. 15,000 నగదు బహుమతిని అందుకున్నారు. వ్యక్తిగత ప్రతిభ ప్రదర్శించిన విద్యార్థి సుదర్శన్ వ్యక్తిగత చాంపియన్‌గా నిలిచి రూ. 1,500 నగదు బహుమతి అందుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన సభలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ ఎస్ ముస్తాక్ అహ్మద్ ఫిజికల్ డైరెక్టర్ మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల్లోను ఇంతటి ప్రతిభ కనబరచడం మా కళాశాలకు, టీటీడీ విద్యాసంస్థలకు గర్వకారణం అని తెలిపారు. అలాగే ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ ఎస్. ముస్తాక్ అహ్మద్ కృషిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. మల్లికార్జునరావు, అధ్యాపకులు డాక్టర్ ఎం. కిరణ్ కుమార్ రాజు, డాక్టర్ ఎం. భీమన్న తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు సేవ చేయడం ఒక వరం



తిరుపతి హెల్త్, నవంబర్ 18 ప్రభాతవార్త: రాష్ట్రీయ సేవా సమితి (రాస్ )ఆధ్వర్యంలో రాస్ సేవా నిలయం నందు స్విమ్స్ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్యకర్తలకు వ్యక్తిత్వ వికాసం పై శిక్షణ కార్యక్రమము నిర్వహించారు. రాయలసీమ ప్రాంతానికి తలమానికమైన స్విమ్స్ ఆసుపత్రి నందు నిత్యం రోగులు రావడం, తదనుగుణంగా రాస్ మహిళవికాస్ పారిశుద్ధ్య కార్యకర్తలు నిత్యం రాత్రి పగలు షిఫ్టులుగా క్లీనింగ్ చేయడం తెలిసిందే. స్విమ్స్ డైరెక్టర్ డా. రవికుమార్, రాస్ ప్రధాన కార్యదర్శి డా.వెంకటరత్నం ఆదేశాల ప్రకారం జరిగిన ఈ శిక్షణకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన మహిళా పోలీస్ స్టేషన్ ఎస్సై సరస్వతి మాట్లాడుతూ, ఆసుపత్రిలో రోగులకు సేవ చేయడం ఒక వరం లాంటిదని, నిత్యం ఆసుపత్రిలో అందుబాటులో ఉండడమే కాకుండా పేషెంట్‌కు సర్వం తానై పరిసరాలను, బాత్రూమ్ లను పరిశుభ్రంగా ఉంచుతున్నారన్నారు. తదుపరి రాస్ డైరెక్టర్ నాగరాజు మాట్లాడుతూ స్విమ్స్ ఆసుపత్రిలో రాస్ ద్వారా సేవలు అందించడం ఒక అవకాశంగా తీసుకున్నామన్నారు. ఈ శిక్షణలో ఏఎస్ఐ గిరిజ, జె ఎస్ ఎస్అధికారి హరి, రాస్ అధికారులు రవి అంబలగన్, సూపర్వైజర్లు, వర్కర్లు పాల్గొన్నారు.

## కుటుంబ సభ్యులకు అండగా స్వమాక్స్

### 72వ సహకార వారోత్సవాలలో సిఈఓ సంగీతం విశ్వనాద్



చంద్రగిరి, నవంబర్ 18 ప్రభాతవార్త: స్వర్ణముఖీ మహిళా పరస్పర సహకార సంఘం (స్వమాక్స్) కుటుంబ సభ్యులకు అండగా నిలుస్తుందని సిఈఓ సంగీతం విశ్వనాథ్ అన్నారు. స్థానిక స్వమాక్స్ కార్యాలయంలో మంగళవారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో 72వ సహకార వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వమాక్స్ సభ్యుల పిల్లల విద్యాభివృద్ధికి సహకరిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన సబ్ డివిజినల్ అధికారి టి.రవిబాబు మాట్లాడుతూ సంఘంలోని సభ్యులు ఒకరి కొరకు అందరూ, అందరి కొరకు ఒక్కరు అనే నినాదంతో కలసి మెలసి పనిచేయాలన్నారు. ఎస్బిఐ అధికారి వల్లీభాషా ఆర్థిక క్రమశిక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యురాలు బి.పద్మావతి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ చంద్రశేఖర్, సునీల్‌దత్, ఎస్బిఐ సిబ్బంది సుబ్రమణ్యం, స్వమాక్స్ సిబ్బంది పి.సుబ్రమణ్యం, ఎం.రవి, ఈ.యుగంధర్, పి.అంజప్ప, వెంకటేష్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## దళిత గిరిజన మైనారిటీలపై దాడులు హేయం

చంద్రగిరి, నవంబర్ 18 ప్రభాతవార్త: దళిత గిరిజన మైనారిటీ వర్గాలపై జరుగుతున్న దాడులు హేయమైన చర్యలని సిపిఐ మండల కార్యదర్శి ఎన్.శ్రీరాములు అన్నారు. స్థానిక టవర్ క్లాక్ వద్ద మంగళవారం సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా దళిత గిరిజన మైనారిటీలపై దాడులు జరుగుతున్న దాడులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల సమితి సభ్యులు కె.వై.రాజా, పార్వతి, గీత, రవిచంద్ర, రవి, మునిరాజా, పంటూ ఖాదర్, తదితరులు పాల్గొన్నారు.

## నడివీధి గంగమ్మకు అంబళ్ళు... సాయంత్రం కుంభాలు



చంద్రగిరి, నవంబర్ 18 ప్రభాతవార్త: జాతర వేడుకలను పురస్కరించుకుని రెండవ మంగళ వారం నడివీధి గంగమ్మ ఆలయాల వద్ద అంబ ళ్ళు సమర్పించారు. శ్రీ ఉగ్రప్రత్యంగిరా పీఠా ధిపతి సూరి స్వామి ఆధ్వర్యంలో కొత్తపేటలోని నడివీధి గంగమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం భక్తులకు పెద్దఎత్తున అంబళ్ళు పంపిణీ చేశారు. సాయంత్రం 6 గంటలకు చంద్రగిరిలోని నాగాలమ్మ మలుపు సమీపంలోని చెట్ల వద్ద కుంభాలు సమర్పించారు. జాతర వేడుకలలో రెండవ వారం వేడుకగా నిర్వహించే కుంభాల సమర్పణ అత్యంత భక్తిప్రత్తుల నడుమ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పినపెద్దలు పాకాల సతీష్‌కుమార్‌రెడ్డి, విరూపాక్షి శంకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బంది తప్పక హాజరు నమోదు చేయాలి.



తిరుపతి కార్పొరేషన్, నవంబర్ 18 ప్రభాతవార్త: సచివాలయ కార్యదర్శులు ప్రతి రోజూ హాజరు నమోదు తప్పక చేయాలని ఇంచార్జి జాయింట్ కలెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం నగరంలోని కెనడి నగర్‌లోని 12,13 వార్డు సచివాలయాలను, డిఅడిక్షన్ సెంటర్ ను తనిఖీ చేశారు. సచివాలయాల్లో సిబ్బంది హాజరు నమోదును పరిశీంచారు, ప్రజల వద్ద నుండి ఎలాంటి వినతులు వస్తున్నాయని తెలుసుకున్నారు. హాజరు నమోదు, కార్యాలయం విధుల రిజిస్టర్‌ను పరిశీలించారు. డి అడిక్షన్ సెంటర్ సిబ్బందితో మాట్లాడారు.కమిషనర్ మాట్లాడుతూ సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న అన్ని విభాగాల కార్యదర్శులు ఖచ్చితంగా హాజరు నమోదు చేయాలని తెలిపారు. వారివారి విధులను నిబద్ధతతో నిర్వహించాలని సూచించారు. కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ అమరయ్య, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, సచివాలయ కార్యదర్శులు, డి అడిక్షన్ సెంటర్ సిబ్బంది ఉన్నారు.

## అధ్యక్ష ద్వయానికి ఘన సన్మానం



రేణిగుంట, నవంబర్ 18 ప్రభాతవార్త: రేణిగుంట మండల టిడిపి అధ్యక్షునిగా ముని చంద్రారెడ్డి, రేణిగుంట పట్టణ టిడిపి అధ్యక్షుడిగా మహబూబ్ బాషా రెండవ పర్యాయం ఏకగ్రీవంగా నియామకం కావడం పట్ల రాష్ట్ర వడ్డెర సంఘం ఉపాధ్యక్షులు టిడిపి సీనియర్ నాయకులు దేవళ్ళ రమణ, రేణిగుంట మండల ఎస్సీ సెల్ మాజీ కన్వీనర్ నెల్లూరు సుబ్రహ్మణ్యం హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం ఇద్దరిని టిడిపి కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. నియోజక వర్గాన్ని అభివృద్ధి పరచడానికి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి నిర్విరామంగా కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు నాగేశ్వరరావు, కాకి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి జిల్లా అధ్యక్షులుగా వంకీపురం పవన్



తిరుపతి విద్య, నవంబర్ 18 ప్రభాతవార్త: సిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తిరుపతి జిల్లా అధ్యక్షులుగా రెండో సారి ఎన్నికైన నందుకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ సిపిఎస్ ఉద్యోగులు పదవీ విరమణ చేశాక వారికి జరుగుతున్న నష్టాన్ని గుర్తించి అన్ని విధాల ఆదుకుంటా నని తెలిపారు. చాలీ చాలని పెన్షన్ తో వృద్ధాప్యంలో తిరిగి బ్రతుకు తెరువు కోసం వేరే ఉద్యోగం వెతుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు చీర్ల కిరణ్,ఎన్నికల అధికారిగా తిరుపతి జిల్లా గౌరవ అధ్యక్షులు ఎన్.మధు బాబు,ఏపీ సీపీ ఎస్ఈఏ రాష్ట్ర నాయకత్వానికి, సిపిఎస్ ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలియచేసారు.

## ఎన్జీవో సంఘం నూతన కార్యవర్గం ఎంపిక



పుత్తూరు (నగరి), నవంబరు 18 ప్రభాతవార్త : ఎపి ఎన్జీవో సంఘం చిత్తూరు జిల్లా నగరి తాలూకా నూతన కార్యవర్గం మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. పండుగ వాతావరణంలో నిర్వహించిన ఎన్నికల్లో మధ్యాహ్నం మూడు గంటల వరకూ జరిగిన నామినేషన్ల స్వీకరణలో ఒకొక్క పదవికి ఒకొక్క నామినేషన్ మాత్రమే రావడంతో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ప్రకటించారు. నగరి తాలూకా నూతన అధ్యక్షుడిగా డి.ప్రభాకర్ వర్మ, సహ అధ్యక్షుడిగా ఎం.ఎస్. ప్రశాంత్, ఉపాధ్యక్షులుగా ఎం.ఎస్.సురేంద్రకుమార్, ఎస్.విజయ కుమార్, ఎ.తులసి జలంధర్, మహిళా ఉపాధ్యక్షురాలిగా కె.దివ్య, కార్యదర్శిగా ఎస్.వెంకటేశులు ఎన్నికయ్యారు. అలాగే సంయుక్త కార్యదర్శులుగా కె.సతీష్, బి.రఘు, ఎన్.ధనవేలు, మహిళా సంయుక్త కార్యదర్శిగా డి.సునీత, కోశాధికారిగా ఎం.పి.భానుచందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా సంఘం చిత్తూరు తాలూకా కార్యదర్శి ఎన్.వి.ప్రసాద్ బాబు, పరిశీలకుడిగా జిల్లా కార్యదర్శి కె.రమేష్, సహాయ ఎన్నికల అధికారిగా జిల్లా ఉపాధ్యక్షుడు వి.ఎస్.రెడ్డియప్పన్ వ్యవహరించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎపిఎన్‌జిఒ అసోసియేషన్ చిత్తూరు జిల్లా అధ్యక్షుడు జె.వి.రాఘవులు మాట్లాడుతూ నూతన కార్యవర్గాన్ని అభినందిస్తూ సంఘం అభ్యున్నతికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. సహచర ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ప్రతి సభ్యుడు చురుగ్గా పాల్గొనాలని తెలిపారు.

## మురళికి అభినందనలు



వెదురుకుప్పం, నవంబర్ 18 ప్రభాతవార్త : మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులుగా ఎంపికైన మెహన్ మురళిని పలువురు మంగళవారం అభినందించారు. మండలంలోని కురివికుప్పం గ్రామంలో టిడిపి నాయ కులు నూతనంగా ఎంపికైన మండల ఆ పార్టీ అధ్యక్షు లను ఆహ్వానించి కేక్ కత్తరించి దుశాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలాభివృద్ధికి ,చిత్తశుద్ధితో కృషి చేస్తానని పార్టీ అధిస్టానం స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ థామస్ ఆశాయాలకు అనుగుణంగా పనిచేయడం జరుగుతుందన్నారు. మండలంలోని ప్రధాన సమస్యలు గుర్తించి పరిష్కారం దిశగా కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు నాథమునిని రెడ్డి, యూనిటట్ కో కన్వీనర్ భరత్ కుమార్, పాతగుంట మాజీ ఎంపిటిసి భాస్కర్ రెడ్డి, మండల టిడిపి కార్యదర్శి మునికృష్ణా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అలాగే శ్రీరంగరాజపురం మార్కెటింగ్ వైస్‌ఛైర్మెన్ రావిళ్ళ దేవరాజుల నాయుడు, చెంచుగుడి మహాభారతం ఆలయ ధర్మకర్త వెంకట్రామ రెడ్డి, తిరుమలయ్యపల్లె మాజీ సర్పంచ్ మొగిలయ్యలు దుశాలువతో మోహన్ మురళిని సన్మానించారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



నారాయణవనం, నవంబర్ 18 ప్రభాతవార్త : జాతీయ 58వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానిక గ్రంథాలయంలో విద్యారి విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ ధ్రాన కార్యదర్శి ఆర్‌వి‌ఎస్ఎస్ శర్మ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ గ్రంథాలయం యొక్క విశిష్టతత గురించి విద్యార్థులందరికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ కోదండనాయుడు, హెడ్‌మాస్టర్లు మనోహరి, కె సులోచన, గ్రంథాలయ అధికారి జీవన్, విద్యార్థులు పాల్గొన్నారు.

## వరద ముప్పు ప్రాంత ప్రజలకు ప్లేట్లు వితరణ

కేవీబీ పురం, నవంబరు 18 ప్రభాతవార్త: మండలంలోని కళత్తూరు దళితవాడ ప్రజలకు కాట్రపల్లి గ్రామ ప్రజలు అందరూ కలసి ప్లేట్లు, తాగునీటి గ్లాసులు వితరణ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కోలా ఆనంద్ చేతుల మీదుగా సామగ్రిని పంపిణీ చేశారు. అనంతరం వరద నీటిని ఉధృత కారణంగా కొట్టుకుపోయిన పూరిల్లు నష్టాన్ని చరవాణి ద్వారా ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లి తక్షణమే సహాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో కాట్రపల్లి గ్రామస్తులు కర్రెయ్య, మధుసూదన్‌రెడ్డి, కోలా గోవర్ధన్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాజరాజేశ్వరీదేవి ఆలయంలో కార్తీకమాస పూజలు

పుత్తూరు రూరల్, నవంబరు 18 ప్రభాతవార్త: మండల పరిధిలోని ఎగువ కనకంపాళెం గ్రామంలో వెలసిన శ్రీ రాజరాజేశ్వరిదేవి ఆలయంలో మంగళవారం కార్తీకమాసం సందర్భంగా అమ్మవారికి విశేష పూజలు, అభిషేకాలు, అలంకరణలు చేశారు. ఈ పూజా కార్యక్రమానికి ఎగువ కనకంపాళెం గ్రామంలోని పాఠశాలలోని విద్యార్థులు హాజరై పూజలు చేశారు.

## ఐక్య పోరాటంతోనే మోదీకి బుద్ధి చెబుదాం




పుత్తూరు రూరల్, నవంబరు 18 ప్రభాతవార్త: దళిత బహుజన గిరిజనులందరూ మోదీ అవలం భిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఐక్యంగా పోరాటం చేయాలని అప్పుడే కేంద్ర ప్రభుత్వానికి బుద్ధి చెబుతామని సీపీఐ పుత్తూరు మండల కార్యదర్శి మహేష్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక అంబేడ్కర్ సర్కిల్ వద్ద సామాజిక న్యాయం ఆత్మగౌరవం జనగణనలో కుల గణన చేపట్టాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. వారు మాట్లాడుతూ సీపీఐ జాతీయ సమితి పిలుపు మేరకు జనగణలో కులగనన చేపట్టాలని సామాజిక న్యాయం ఆత్మగౌరవం తదితర అంశాలపై ఈ దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు చంద్రబాబు, గోపి, సర్వన, సెల్వరాజ్, దిలీప్, చంద్ర ఆచారి, అనుబు, రమణ, కృష్ణారెడ్డి, శ్రీనివాసులు, రమేష్ పాల్గొన్నారు.

## వైసీపీ కోటి సంతకాలు సేకరణ



సత్యవేడు, నవంబరు 18 ప్రభాతవార్త: రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైసీపీ పార్టీ కోటి సంతకాల సేకరణకు శ్రీకారం చుట్టింది. రాష్ట్ర వైసీపీ పిలుపు మేరకు మంగళవారం తిరుపతి జిల్లా సత్యవేడు పార్టీ కార్యాలయంలో పలువురు వైసీపీ నాయకుల నుంచి సంతకాల సేకరణ ప్రక్రియను వైసీపీ మండల కన్వీనర్ సుశీల్‌కుమార్‌రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వైసీపీ మండల కన్వీనర్ సుశీల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రభుత్వపరంగా బలోపేతం చేయాల్సింది పోయి, తత్భిన్నంగా ప్రైవేటీకరణ చేయడానికి పూనుకోవడం సబబుగా లేదన్నారు. సుశీల్‌కుమార్‌రెడ్డి సంతకాల సేకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు బెల్ట్ రమేష్, ఎంపీటీసీ శరవణ, రాబర్ట్, గురు ప్రసాద్, పళణి, శ్రీధర్‌రెడ్డి, పునీత్ కుమార్, ఎంపీ రవి, మస్తానమ్మ, మాణిక్యం, చిన్నబ్బ, కనకరాజు, రాము, టెంకాయల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## సదరన్ శ్లాట్‌కు విశేష స్పందన



శ్రీకాళహస్తి, నవంబర్ 18 ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత వైద్యసేవలందించటంలో చొరవ చూపుతుంది.దివ్యాంగులకు సులభ రీతిలో ధృవీకరణ పత్రాలను అందించుటకు మంత్రి సత్యకుమార్ యాదవ్ దిశ దెశ నిర్దేశం చూపుతు న్నారు. ప్రభుత్వ వైద్యశాలల్లో సౌకర్యాలు పెంచుతూ సామాన్యులకు వైద్యసదుపాయాలు అందించుటకు ఆదేశిస్తున్నారు.ఈ నేపధ్యంలో గత వారం రోజులుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ, శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో మంగళ వారం సదరన్ శ్లాట్ ఏర్పాటు చేసారు. వందలాది మంది దివ్యాంగులు రాగా ఆర్థో డాక్టర్ సి.జయగోపాల్ యాదవ్ చొరవతో వారికి సర్టిఫికేట్లను మంజూరు చేయటానికి వైద్యపరీక్షలు జరుపుతున్నారు. శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో అత్యాధునిక సదుపాయాలు కల్పించారు. లెటెస్ట్ స్కానింగ్‌లు, ఎక్స్‌రే యూనిట్స్ ఉన్నాయి. రోగులు సద్వినియోగం చేసుకుంటున్నారు.

## సహాయక పరికరాల గుర్తింపు శిబిరం

విజయపురం, నవంబరు 18 ప్రభాతవార్త: ఈ నెల 22న శనివారం నగరి పీసీఎన్ బాలుర హైస్కూలులో వికలాంగులు, వృద్ధ పౌరుల కోసం సహాయక పరికరాల గుర్తింపు శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు విజయపురం రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ అశోక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన లబ్ధిదారులకు సహాయక పరికరాలైన వాకింగ్ స్టిక్స్, లెగ్ స్టిక్స్, బ్యాటరీ ఆపరేటర్ ట్రై సైకిల్స్, రోలెటర్లు, ఎంఎస్ కిడ్స్ అంధులకు టాకింగ్ వాచ్‌లు, వైట్ కేన్లు, టచ్ ఫోన్లు, వాయిస్ ఫోన్లు, ఎల్బో క్రచ్చులు, కుష్టు రోగుల కిడ్స్, డైసీ ప్లేయర్లు, ఎంఐడీ కిడ్స్, స్మార్ట్‌కేన్, కృత్రిమ అవయవాలు తదితరులకు ఉచితంగా పంపిణీ చేస్తారని తెలిపారు.

## నేడు కోసలనగరంలో కలెక్టర్, ఎమ్మెల్యే పర్యటన

విజయపురం, నవంబరు 18 ప్రభాతవార్త: మండలంలోని కోసలనగరం గ్రామంలో బుధవారం చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ పర్యటిస్తారని తహసీల్దార్ కిరణ్ తెలిపారు. మండలంలోని కోసలనగరం సచివాలయం ఆవరణలో ఏర్పాట్లు జరుగుతున్నట్లు తెలిపారు.

## బాబా ఆలీషా గంధోత్సవం



తొట్టంబేడు, నవంబర్ 18 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి-చెన్నై రోడ్డులోని ఎల్ఐసి కార్యాలయం ఎదురుగా వెలసిన మగ్దూంబాబా దర్గాలో మంగళవారం గందోత్సవం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ దర్గాకు కుల మతాలకు అతీతంగా భక్తులు హాజరై మొక్కులు తీర్చుకున్నారు. ఉదయం నుంచి ముర్షైద్‌ల జరబ్బులతో చక్కగా భక్తి గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమాలకు రాష్ట్ర మైనారిటి కార్యనిర్వాహక కార్యదర్శి షాకీర్ అలి హాజరయ్యారు. మధ్యాహ్నం అన్నదానం జరిపారు. షాకీర్ అలితో పాటు మైనారిటి నియోజకవర్గం అధ్యక్షులు షఫీ, కోఆపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ దొరబాబు, ఎన్ఆర్ఐ జహీర్ అహమ్మద్, మీర్జావలి, మధుసూధరావు, నయిం, నాగూర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

## కన్నలి శివాలయంలో దీపోత్సవం



తొట్టంబేడు, నవంబర్ 18 ప్రభాతవార్త: రాస్ సారధ్యంలో మంగళవారం రాత్రి మండలంలోని పెద్దకన్నలి శివాలయంలో కార్తీక దీపోత్సవాన్ని కన్నుల పండు వగా నిర్వహించారు. సేవా సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ వెంకటరత్నం సూచనలతో వి.నాగరాజు సారధ్యంలో మహిళా పొదుపు సంఘాలు, మహిళలు అత్యంత వైభవంగా దీపోత్సవంను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో రాస్ ప్రాజెక్టు ఆఫీసర్ కరుణాకర్ నాయుడు, ఫీల్డ్ అధికారులు వినోద్, ముఖేష్, సుబ్బారావు, నాగలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## దళిత, గిరిజన, మైనార్టీలపై దాడులకు నిరసన : సిపిఐ



శ్రీకాళహస్తి, నవంబర్ 18 ప్రభాతవార్త: రాష్ట్రంలో ఎక్కువౌతున్న దళిత, గిరిజన, మైనార్టిలపై జరుగుతున్న దాడులకు నిరసనగా రాష్ట్ర సిపిఐ పిలుపు మేరకు మంగళవారం శ్రీకాళహస్తిలోని ఆర్‌టిసి సర్కిల్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా జరిపారు. సిపిఐ నాయకులు మించల శివకుమార్, రోద్ల గోపి ముఖ్య అతిధులుగా హాజరు కాగా ఆందోళన చేపట్టారు. ఆందోళన కార్యక్రమాల్లో ఏరియా కార్యదర్శి చందు, ఏఐటియుసి నాయకులు మురళి,,జనార్ధన్,మోహన్ అంకయ్య,ప్రవీణ్, శ్రీను,నరసయ్య తదితరుల సారధ్యంలో ఆందోళన చేపట్టారు.

## మండలంలో పార్టీని కాపాడాం



తొట్టంబేడు, నవంబర్ 18 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని తొట్టంబేడు మండలంలో సుమారు 21 సంవత్సరాల పాటు తెలుగుదేశం పార్టీని కంటికి రెప్పలా కాపాడుకుంటూ పార్టీ ప్రాభవాన్ని తగ్గకుండా కాపాడమని మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మండల ఉపాధ్యక్షుడు గాలి మురళినాయుడు జోనల్ ఏరియా కోఆర్డినేటర్ దీప్‌క్‌రెడ్డికి విన్నవించారు. తాను 21 సంవత్సరాల పాటు పార్టీ అధ్యక్షుడుగా కొనసాగా మన్నారు. తమ కుటుంబం నుంచి మండల ఉపాధ్యక్షుడుగా, జెడ్‌పిటిసిగా తమ గ్రామానికి చెందిన మహిళను ఎంపిపిగా కొనసాగారన్నారు. దీపక్‌రెడ్డిని దుశ్శాలువతో సత్కరించారు. ఆయనతో పాటు నియోజకవర్గ పరిశీలకులు అంకయ్య చౌదరి, తిరుపతి పార్లమెంటు అధికార ప్రతినిధి చెన్న రాఘవులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏర్పేడు మండల కేంద్రంలో సిపిఐ ధర్నా



శ్రీకాళహస్తిరూరల్, నవంబర్ 18 ప్రభాతవార్త: సిపిఐ జాతీయ సమితి పిలుపు మేరకు మంగళవారం ఏర్పేడు మండల సిపిఐ నాయకులు తహశీల్దార్ కార్యలయం వద్ద ధర్నా చేసారు. దళితులు, గిరిజనులు, మైనారి టిలు, మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా జనగణనలో కులగణన చేపట్టాలని డిమాండ్ చేసారు. నియోజకవర్గ ఇన్‌చార్జి జనమాల గురవయ్య మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోదీ రాష్ట్రంలో దళిత, గిరిజన, మైనారిటిలపై జరుగుతున్న దాడులపై న్యాయం జరగటం లేదన్నారు. ఈ కార్యక్రమాల్లో మండల కార్యదర్శి సర్దార్ శివ, ఏఐటియూసి నియోజకవర్గ కార్యదర్శి తుండు మల్లికార్జున్ పార్టీ శాఖ కార్యదర్శి మణి మహిళలు పాల్గొన్నారు.

## డిసెంబర్ 5 నుంచి సుదర్శన ప్రక్రియ శిక్షణ

శ్రీకాళహస్తి, నవంబర్ 18 ప్రభాతవార్త: శ్రీకాళహస్తిలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ హ్యాపినెస్ కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు రాజేశ్వరరావు, హరి సంయుక్తంగా తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ డిసెంబర్ 5 నుంచి 7వ రకు మూడు రోజుల పాటు ప్రపంచంలోని అతిశక్తివంతమైన శ్వాస ప్రక్రియ సదుర్శన క్రియ పై శిక్షణను ఇవ్వబడుతుందన్నారు. శిక్షణను సీనియర్ ఆర్ట్ ఆఫ్ లివి ంగ్ ఉపాధ్యాయుడు క్రాంతి, హరి అందిస్తారన్నారు. రోగ నిరోధక వ్యవస్థ బలపడుతుందని, నిద్రనాణ్యత పెరుగుతుందని మెరుగైన గుండె ఆరోగ్యం ఊపిరితిత్తుల సామర్థ్యం పెరుగుతుందని, మెరుగైన శ్వాశ కోశ ఆరోగ్యం మెదడు పని తీరు మెరుగుపడుతుందన్నారు.

## పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం



బుచ్చినాయుడు కండ్రిగ, నవంబరు 18 ప్రభాతవార్త: పర్యావరణ పరిరక్షణ పచ్చదనం పెంపొందించి పరిసరాల పరిశుభ్రత పాటించిన ప్పుడు ఇతర రోగాలు అరికట్టి సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని ఎంపీడీవో వెంకటరత్నమ్మ తెలి పారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎల్ఎస్‌డీజీ థీమ్-5-పర్యావరణాన్ని పరిరక్షిం చడం, పచ్చదనాన్ని పెంపొందించడం అనే కార్యక్రమంపైన మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పంచాయతీ కార్యదర్శులకు, సర్పంచ్‌లకు, ఉప సర్పంచ్‌లకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో వెంకటరత్నమ్మ మాట్లాడుతూ ప్రకృతి ప్రసాదించిన సూర్యకాంతి, నీరు, మట్టి వనరులను కాపాడుకుంటూ మనం శుభ్రత, పచ్చదనం, స్థిరత్వం కలిగి అవసరమైన పారిశుధ్యం చేపట్టి సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ లిక్విడ్ వేస్ట్‌మేనేజ్‌మెంట్, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్ వాటిపైన శిక్షణ ఇస్తూ అలాగే పర్యావరణం కాపాడుటలో ప్లాస్టిక్ నివారణకు చేయవలసిన పరిష్కారాలు అలాగే తడి చెత్త, పొడి చెత్త వేరు చేయడం గురించి చెబుతూ వేస్ట్ ఎన్ని రకాలు వాటిని రీ సైకిల్ ఎలా చేస్తారు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలపరిషత్ అభివృద్ధి అధికారి ఎం.వెంకటరత్నమ్మ, డిప్యూటీఎంపీడీవో జి.రాజేష్, మండలంలోని పంచాయతీ సెక్రటరీలు, సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, రిసోర్స్ పర్సన్ ఎం.చిరంజీవి, జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

## ఐక్యంగా ఉంటే డిమాండ్లను పరిష్కరించుకోవచ్చు

**- ఎన్ఎంయు గౌరవాధ్యక్షులు లక్కమినేని కోటేశ్వరరావు**



వెంకటగిరి, నవంబర్ 18 ప్రభాతవార్త: కార్మికులందరూ ఐక్యంగా ఉంటే డిమాండ్లను పరిష్కరించుకోవచ్చని ఎన్ఎంయు గౌరవాధ్యక్షులు లక్కమనేని కోటేశ్వరరావు తెలిపారు. డిపో జనరల్ బాడీ సమావేశం జిల్లా అధ్యక్షులు డివిఆర్ కుమార్‌గా అధ్యక్షతన ఎల్‌కెఆర్ హాల్ నందు నిర్వహించబడినది. ఆయన ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గత ప్రభుత్వం గుర్తించింది అని తెలిపారు. ఈ సమావేశంలో జోనల్ కార్యదర్శి చెన్నారెడ్డి రాష్ట్ర కార్యదర్శి చెంచులయ్య,జిల్లా కార్యదర్శి బిఎస్ బాబు, ఉపాధ్యక్షులు గుణశేఖర్, జాయింట్ సెక్రెటరీ సతీష్, అసిస్టెంట్ సెక్రటరీ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. ఈ సమావేశంలో డిపో అసోసియేషన్ రీ ఆర్గనైజేషన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా డిపో అధ్యక్షులుగా పూర్ణ రావు, డిపో సెక్రటరీగా కె.వి రత్నం, గ్యారేజ్ అధ్యక్షులు ఏ ఎం రాజా, గ్యారేజ్ సెక్రటరీగా కేఎల్ రావుని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా ఈ సమావేశానికి మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నికై మొట్టమొదటిసారిగా డిపోకి విచ్చేసిన శుభ సందర్భంగా మర్యాదపూర్వకంగా జిల్లా అధ్యక్షులు డివిఆర్ కుమార్‌ని, జిల్లా సెక్రటరీ బిఎస్ బాబుని వెంకటగిరి డిపో కమిటీ తరపున గజమాలతో ఘనంగా సన్మానించడం జరిగింది.

## గ్రామాల్లో పారిశుద్ధం మెరుగుపరచాలి: ఎంపీడీవో



బాలాయపల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త: గ్రామాల్లో పారిశుధ్యం మెరుగు పరచాలని ఎంపీడీవో నారాయణ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ సర్పంచులకు, ఉపసర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీవో శిక్షణ ఇస్తూ థీమ్5 క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ అనే కార్యక్రమంపై శిక్షణ ఇచ్చారు. గ్రామాల అభివృద్ధికి వనరులు ఏ విధంగా తయారు చేసుకోవాలనే అంశంపై సూచనలు ఇచ్చారు. ముందుగా మహాత్మ గాంధీజీ, డాక్టర్ బిఆర్. అంబేద్కర్ చిత్రపటాలకు ఎంపీడీవో నారాయణ, సర్పంచులు బి. వెంకటసుబ్బయ్య, దట్టం అంజలి, డిప్యూటీ ఎంపీడీవో టి.రామకృష్ణలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఉప సర్పంచ్లు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఏవోశిక్షణ డీజే వినిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, మహిళలపై దాడులు ఆపాలి



గూడూరు, నవంబర్ 18 ప్రభాతవార్త: బీజేపీ పాలనలో దేశంలో ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, మహిళలపై దాడులు మితిమీరి పోతున్నాయని సీపీఐ నాయకులు ధ్వజమెత్తారు. పట్టణంలోని టవర్ క్లాక్ సెంటర్లో సీపీఐ జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా మంగళవారం రాష్ట్రంలో జన గణనలో కులగణన చేపట్టాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం గూడూరు టవర్ క్లాక్ సెంటర్లో ఆ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సీహెచ్. ప్రభాకర్ మాట్లాడుతూ దేశంలో ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు, మహిళలపై దాడులు చేస్తున్నారన్నారు. బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి నాసిన భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ న్యాయం కోసం పోరాటం చేస్తున్న సీపీఐకి బీఎస్పీ అండగా ఉంటుందన్నారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జీ. శశి కుమార్ మాట్లాడుతూ బీజేపీ, ఆర్ఎస్ఎస్, భజరంగ్ దళ్ హిందూత్వను పెంచేందుకు ముస్లిమ్స్, క్రిస్టియన్లపై దాడులకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యకం చేశారు. సీపీఐ చిల్లకూరు మండల కార్యదర్శి గుండాల రమేష్, సీపీఐ నాయకులు వై. సునీల్, నాయకులు మందా రాఘవులు, సంపూర్ణ, వెంకటమ్మ, లక్ష్మి, ముఠా వర్కర్స్ నాయకులు వెంకటయ్య, అంకయ్య, చాన్‌బాషా, ఏఐఎస్ఎఫ్ నాయకులు రిజ్వాన్‌లు పాల్గొన్నారు.

## ఇక పల్లె శుభ్రత గా ఉండాలి : ఎంపిడివో

కోట,నవంబర్ 18 ప్రభాతవార్త: పంచాయతీల్లో పచ్చదనం, పరిశుభ్రతకు ప్రభుత్వం నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఎంపిడివో దీలిప్ కుమార్ చెప్పారు. స్దానిక ఎంఆర్‌సి భవనంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్ని ప్రసంగించారు.థీమ్-5 క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ పేరుతో కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నెల రోజుల పాటు ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.గ్రామాల్లో పచ్చదనం మెరుగుకు ప్రత్యేక చర్యలు తీసుకొవడం జరుగుతదన్నారు. ఈ సమావేశంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు.

## కోడిగుడ్డు.. ధర ఉడుకుతోంది. !

కోట,నవంబర్ 18 ప్రభాతవార్త: ఓ వైపు కురగాయల ధరల మండతుంటే మరో వైపు కోడిగుడ్ల ధరలు కూడా విపరీతంగా పెరుగుతున్నాయి. కూరగాయల్లో ఎక్కువ శాతం వంద రూపాయాలకు చేరుకున్నాయి.ఈ సమయంలో కోడిగుడ్డు ఏడు రూపాయలకు చేరడం వినియోగదారులను ఇబ్బంది పెడుతోంది. ప్రసుత్తం కారిక్త మాసం ఉపవాసాలకు తోడు అయ్యప్ప దీక్షల సమయం. ఈసమయంలో గుడ్ల వినియోగం తగ్గుతుంది. ఈ సారి మాత్రం ధర పెరిగింది. గుడ్ల ఉత్పత్తి తగ్గడంతో ఈ పరిస్దితి తలెత్తిందని విక్రయదారులు చెబుతున్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

కోట,నవంబర్ 18 ప్రభాతవార్త: అతివలు కుటుంభంలో ఆర్దికంగా రాణిస్తేనే అభివృద్ది చెందుతారని ఎపిఎం అనిల్ పేర్కొన్నారు. మంగళవారం స్దానిక ఐకెపి కార్యాలయూంలో జరిగిన సమావేశంలో తొలి విడత జరిగిన శిక్షణ తరగతులు జరిగాయి. ఈసందర్బంగా ఆమె మాట్లాడుతూ విద్య వైద్య రంగాల్లో పురుషులతో పాటు మహిళాలు కూడా రాణించాలని అందుకు పొదుపు సంఘాలు గ్రామాల్లోని మహిళాలకు విద్య ప్రాధాన్యతను వివరించాలన్నారు. పిల్లలు మద్య వ్యతసం ఉండరాదన్నారు. అందరాన్ని సమానంగా చూడాల్సిన బాద్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. కోట మండలాన్ని ప్రయెత్మాకంగా మోడల్ సెంటర్‌గా ఎంపిక చేశారని చెప్పారు. ఇందులో భాగంగా మూడు రోజుల పాటు శిక్షణ తరగతులను నిర్వహించడం జరుగుతుందన్నారు. హిమబిందు,సిసిలు పాల్గొన్నారు.

## పరిషత్ కార్యాలయ మరమ్మతు పనులు



డక్కిలి,నవంబర్ 18 ప్రభాతవార్త: డక్కిలి మండల పవరిషత్ కార్యాలయ మరమ్మతుల పనులు గత వారం రోజులు నుంచి ముమ్మరంగా జరుగు తున్నాయి. గత40 ఏళ్ల క్రితం నిర్మించిన మండల పరిషత్ కార్యాలయ భవనం పూర్తిగా శిధిలావస్తకు చేరుకుంది.గత ప్రభుత్వం హయాంలో నూతన ఎంపీడీవో భవనంను నిర్మించాలని అప్పటి వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి శంఖుస్దాపన చేసినా నిధులు మంజూరుకాకపోవడం వల్ల పనులు జరగలేదు. అయితే తాత్కాలికంగా మండల పరిషత్ కార్యాలయంను మరమ్మతులు చేసేందుకు ప్రస్తుతం ఎంపీపీ గోను రాజశేఖర్ మండల పరిషత్ నిధులతో మరమ్మత్తుల పనులు చేడుతున్నారు. ఈసందర్బంగా ఎంపీపీ రాజశేఖర్ మాట్లాడుతూ మండల పరిషత్ కార్యాలయం పూర్తిగా పాడుపడిపోయిందని చెప్పారు.

## నేడే అన్నదాత సుఖీభవ

పెళ్లకూరు నవంబర్18 ప్రభాతవార్త : నియోజకవర్గంలో రైతులకు ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని నాయుడుపేట లోని శ్రీనివాస కళ్యాణమండపం నందు సూళ్లూరుపేట శాసన సభ్యురాలు డా.నెలవల విజయ శ్రీ ఆధ్వర్యంలో బుధవారం అన్నదాత సుఖీభవ కార్యక్రమం ద్వారా ఓజిలి 4504 మంది రైతులు, తడ 3301 రైతులు, డివి సత్రం 5323 రైతులు, నాయుడుపేట 4358 రైతులు,పెళ్లకూరు 4938 రైతులు, సూళ్లూరుపేట 4139 రైతులు, మొత్తం ఆరు మండలాల్లో 26,563 మంది రైతులు లబ్ధి పొందనున్నారని.ఈ కార్యక్రమంలో నాయుడుపేట వ్యవసాయ అధికారి జె. గణేష్, పెళ్లకూరు మండల టిడిపి అధ్యక్షుడు సంచి కృష్ణయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కిలారి గోపి యాదవ్, సొసైటీ డైరెక్టర్ గోపాల్, టిడిపి నాయకులు గంగా బత్తిన. శ్రీనివాసులు, వెంకటాచలపతి, జి భాస్కరయ్య, సిహెచ్.పెంచలయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ వారోత్సవాలు

సూళ్లూరుపేట, నవంబర్18 ప్రభాతవార్త : జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా సూళ్లూరుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గ్రంథాలయ అధికారి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఐదవ రోజున విద్యార్థినీ విద్యార్థులకు చిత్రలేఖనం వ్యాసరచన క్విజ్ క్రీడా పోటీలు నిర్వహించారు. లైబ్రేరియన్ అధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రంథాలయాలు విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు మాట్లాడలేని భావనలను ఊహాచిత్రాలను ఎంతో ఏకాగ్రతగా తయారు చేయవచ్చునన్నారు. తెలుగు అధ్యాపకులు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మనిషి వివరించలేని కొన్ని సున్నిత భావాలను పెయింటింగ్ రూపంలో చూపించవచ్చునన్నారు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు.

## మోడల్ మండలంగా బాలాయపల్లిని తీర్చిదిద్దాలి



బాలాయపల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త: మండల సమాఖ్య కార్యాలయంలో సంఘ బంధం అధ్యక్షులతో వెలుగు ఏపిఎం కిరణ్ శిక్షణ నిర్వహించారు. ఈశిక్షణ మూడు రోజులు పాటు జరుగుతుందని బాలాయపల్లి మండలాన్ని ప్రభుత్వం మోడల్ మండలంగా ఎంపిక చేసినట్లు తెలిపారు. ఆరోగ్యం, విద్య, సుస్థిర పాలన, నైపుణ్యాలు, వ్యవసాయం వంటి ఎనిమిది అంశాలను తీసుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. అభివృద్ధికి ప్రణాళికలు తయారుచేసి ప్రభుత్వానికి పంపాలన్నారు. మన డబ్బులు మన లెక్క అని మొబైల్ యాప్ ద్వారా ఎవరి ఖాతాల్లో డబ్బులు వారే నిర్వహించుకునేలాగా శిక్షణ ఇస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ట్రైనర్లు చంగల రాయలు, రాజేశ్వరి, సంఘ బంధం అధ్యక్షురాలు రాజేశ్వరి, వి.ఓ.ఏ, సి.సి.లు తదితరులు పాల్గొన్నారు.

## దళితులపై దాడులను అరికట్టాలి : సిపిఐ

వెంకటగిరి, నవంబర్ 18 ప్రభాతవార్త : దళిత, గిరిజనుల, మైనార్టీలపై జరుగుతున్న దాడులను వెంటనే అరికట్టాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మన్యం పెంచలయ్య తెలిపారు. దళిత గిరిజనులపై దాడులు అరికట్టాలని వెంకటగిరి తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ నాయకులు ధర్నా చేశారు. దాడులు రోజురోజుకు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు బాలకృష్ణయ్య, శివకుమార్, జాన్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రాందీ షాపుల యజమానులు నిరసన



వెంకటగిరి, నవంబర్ 18 ప్రభాతవార్త: పట్టణంలోని మద్యం దుకాణాలను మూసివేసి లైసెన్స్ దారులు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ వద్ద నిరసన చేశారు. ప్రభుత్వం ముందుగా తమకు చెప్పిన విధంగా పర్సంటేజ్ ఇవ్వడం లేదని, పలు రకాల నిబంధనలతో ఇబ్బంది పెడుతున్నారని లైసెన్స్ దారులు వాపోయారు. లిక్కర్ షాపుల తాళాలను ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో అప్పగించారు. ప్రభుత్వం మొదట 20 శాతం కమిషన్ ఇస్తామని చెప్పి తొమ్మిది శాతం ఇచ్చిందని యజమానులు వాపోయారు. పర్మినెంట్ రూమ్ ఉండాలని లేకుంటే ఏడున్నర లక్షలని ఇబ్బంది పెడుతున్నట్లు చెప్పారు. మద్యం షాపులను నిర్వహించలేమని యజమానులు వాపోయారు. నిరసన కార్యక్రమాలు లైసెన్సు దారులు శివారెడ్డి, వల్లభనేని మధు నాయుడు, చంద్రమౌళిరెడ్డి, లక్కమునేని కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో పోటీ కార్యక్రమాలు



వెంకటగిరి, నవంబర్ 18 ప్రభాతవార్త : మహాత్మా గాంధీ శాఖ గ్రంథాలయం ఆధ్వర్యంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్బంగా గ్రంథాలయంలో వివిధ పోటీ కార్యక్రమాలు ఈ నెల 20 వరకు జరుగుతాయని గ్రంథాలయ సహాయకురాలు టీ. లీలావతి తెలిపారు. విద్యార్థిని, విద్యార్థులలో సృజనాత్మకత, పఠన పట్ల ఆసక్తి పెంపొందించడానికి భాగంగా వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వం వంటి పోటీలు నిర్వహించారు.ప్రతి విభాగంలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను ఈనెల 20న జరగనున్న ముగింపు కార్యక్రమంలో ప్రదానం చేస్తామని తెలిపారు.

## గ్రామసభలో రీ సర్వే పట్టాలు పంపిణీ



వాకాడు, నవంబర్ 18 ప్రభాతవార్త: స్వమిత్వ గ్రామ సభ ఎంపీడీవో సాయి ప్రసాద్ ఆధ్వర్యంలో డిఎల్‌పిఓవాణి, మండల పార్టీ టిడిపి కన్వీనర్ మధుసూదన్ రెడ్డిల చేతుల మీదగా రీ సర్వే పట్టాలను గ్రామ ప్రజలకు పంపిణీ చేశారు. మంగళవారం మండలంలోని కొండూరు గ్రామ రీ సర్వే పేజీ2లో గ్రామసభ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి మండల పార్టీ కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్వ మిత్వ రీ సర్వే సకాలంలో పూర్తిస్థాయిలో చేసిన అధికారులకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. డిఎల్పిఓ వాణి మాట్లాడుతూ పేదవారికి ఉచితంగా ఇంటి పట్టాలని జారీచేయడం ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఎంపీడీవో సాయిప్రసాద్ మాట్లాడుతూ మండలంలోని కొండూరు సచివాలయం పరిధిలో రీ సర్వే పేజ్ 2లో 181గాను 181 మందికి నూరు శాతం స్వమిత్వ రీసర్వేని పూర్తిచేసి స్థలాలకు రీ సర్వే పట్టా గ్రామ ప్రజలకు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఎంపీడీవో దేవదానం, పంచాయతీ కార్యదర్శి శివకుమారి, సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చదువుతో పాటు...ఆటపాటలపై దృష్టి సారించాలి



వెంకటగిరి, నవంబర్ 18 ప్రభాతవార్త : చిన్నారులు చదువుతో పాటు ఆటపాటల పై దృష్టి సారించాలని సిఐ ఏవి రమణ తెలిపారు. పట్టణంలోని నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో విద్యార్థులకు ఎన్ పి ఎల్ ప్రోగ్రాంలో భాగంగా ఆటల పోటీలు నిర్వహించారు. కంగారు జంపు, రోలింగ్ బాల్, పరుగు పందెం, మంకీ అండ్ క్యాట్ తదితర పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏటీఎం రియాజ్, ప్రిన్సిపాల్ మహేష్, ఈ కిడ్స్ కోఆర్డినేటర్ పుష్ప, ఏవో మల్లికార్జున, వైస్ ప్రిన్సిపాల్ వెన్నెల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## చౌక దుకాణ కేంద్రాలను తనిఖీ



పెళ్లకూరు నవంబర్ 18 ప్రభాతవార్త: తిరుపతి జిల్లా డి ఎస్ ఓ శేషచలం రాజు వారి ఆదేశాల మేరకు చౌక దుకాణాల తనిఖీని పెళ్లకూరు మండల తహసిల్దార్ సిహెచ్ హరికృష్ణ చేపట్టారు. ఈ తనిఖీలో భాగంగా మండలంలోని పెన్నేపల్లిలోగల చౌక దుకాణ కేంద్రాన్ని పరిశీలించగా సదరు షాపు నందుగల సరుకులు మరియు ఆన్లైన్ నందు గల సరుకుల వివరాలు సరిగా ఉన్నాయన్నారు. ఎం ఆర్ ఓ హరికృష్ణ, ఆర్ఐ సంతోష్ బాయ్ మరియు జూనియర్ అసిస్టెంట్ పాల్గొన్నారు

## విశ్వం వరల్డ్ రికార్డ్ అందుకున్న మయూరి



గూడూరు, నవంబర్ 18 ప్రభాతవార్త: పట్టణంలోని ప్రముఖ సామాజికవేత్త సేవా దృక్పరుడు డాక్టర్ బండి శ్యామసుందరరావు (మయూరి శ్యామ్ యాదవ్) మరొక అరుదైన రికార్డ్ సాధించారు. మయూరి శ్యామ్ యాదవ్ చేసినటువంటి సామాజిక సేవా కార్యక్రమాలు గుర్తించి విశ్వం వరల్డ్ రికార్డ్ అవార్డు అందించారు. ఈ సందర్భంగా మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ నాకు ఈ అవార్డు దక్కడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. తల్లిదండ్రులు కీర్తిశేషులు బండి వనమ్మ, కృష్ణయ్య దీవెనలతో పాటు మయూరి స్వీట్స్, వనజా కృష్ణ కళ్యాణ మండపం సహాయ సహకారాలతో నిర్వహించడం జరుగుతుందని డాక్టర్ మయూరి శ్యామ్ యాదవ్ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

## జగన్‌ను సీఎం చేసుకుందాం

గూడూరు, నవంబర్ 18 ప్రభాతవార్త: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు మాజీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ వి.ఖాదర్బాషాను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి మహమ్మద్ మగ్దూమ్ మొహిద్దీన్ ఆయన నివాసం నందు మర్యాదపూర్వకంగా కలిశారు. చిత్తశుద్ధితో జగనన్నను తిరిగి సీఎంగా చేసుకోవాలనే ఏకైక లక్ష్యంతో పనిచేయాలని అన్నారు. అనంతరం మగ్దూమ్ శాలువాతో సత్కరించారు.

## గూళూరు చెరువు సమస్య పరిష్కారం



వడమాలపేట, నవంబరు 18 ప్రభాతవార్త: గూళూరు చెరువు సమస్యనఉ ఆయకట్టు రైతులకు, ముంపు భూముల రైతులకు నష్టం కలగకుండా అందరికి ఆమోద యోగ్యంగా రెండు నెలలో పరిష్కారానికి కృషి చేస్తానని అంత వరకు సహనంగా ఉండాలని తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వరులు తెలిపారు. వడమాలపేట మండలంలోని గూళూరు చెరువును ఆయన మంగళవారం సాయంత్రం సందర్శించారు. 49 ఎకరాల విస్తీర్ణంగల గూళూరు చెరువు నీటిని సుమారు ఏడు గ్రామాల రైతులు సాగునీరుగా ఉపయోగించుకునేవారు. ఈ చెరువు తూములు మరమ్మతుకు నోచుకోక పూడి పోయాయి. దీంతో చెరువు నీరు నిల్వ ఉండడంతో శ్రీ బొమ్మరాజపురం రైతులకు చెందిన సుమారు 390 ఎకరాల పట్టా భూములు ముంపుకు గురయ్యాయి. దశాబ్దాలుగా నీరు నిల్వ ఉండడంతో రైతులు పంటలు పెట్టుకోలేక ఇబ్బంది పడుతున్నారు. చెరువు తూము మరమ్మతు చేయడానికి ఆయకట్టురైతులు అభ్యంతరం చెబుతుండడంతో సుమారు దశాబ్ద కాలంగా సమస్య జఠిలంగా మారింది. దీనిపై ముంపుకు గురై నష్టపోతున్న రైతులు నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్‌ను కలసి న్యాయం చేయాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అందరికి న్యాయం జరిగేలా చూడాలనికోరారు. దీంతో మంగళవారం గూళూరు చెరువు వద్దకు చేరుకన్న కలెక్టర్ ముందుగా ఆయకట్టు రైతులతో మాట్లాడారు. చెరువులో నీళ్లు నిల్వ ఉండడం వల్ల భూగర్భజలాలు పెరిగాయని బోర్లలో పుష్కలంగా నీళ్లు ఉన్నాయని తూము తీసేస్తే మూడు నెలలకు చెరువు ఖాళీ అయిపోతుందని తెలిపారు. తూముకు మరమ్మతులు అవసరం లేదన్నారు. అనంతరం ఆయకట్టు రైతులతో మాట్లాడారు. చెరువు నిండినప్పుడు మా భూములు మునిగిపోతాయని నీళ్లు తగ్గుతూ ఉంటే పంటలు పండించుకునే వారమని తెలిపారు. మా భూములు ముంపు పట్టాలు కాదని సెటిల్‌మెంటు భూములు అన్నారు. ఇరిగేషన్ ఈఈ వెంకటేశ్వరప్రసాద్, ఆర్డీవో రామ్మోహన్, ఇరిగేషన్ డీఈ శ్రీనివాస్, పుత్తూరు, వడమాలపేట ఏఈలు నాయర్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రపతి పర్యటనకు ట్రాఫిక్ ఆంక్షలు



తిరుచానూరు, నవంబర్ 18 ప్రభాతవార్త: భారత రాష్ట్రపతి తిరుపతి పర్యటన నేపథ్యంలో పోలీస్ శాఖ ట్రాఫిక్ ఆంక్షలను విధించారు. ఈ సందర్భంగా తిరుపతి ఎస్పీ సుబ్బారాయుడు ఆదేశాల మేరకు డిఎస్పి ప్రసాద్, సీఐ సునీల్ కుమార్ పాత్రికేయులకు ప్రకటన ద్వారా తెలియజేశారు. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 20, 21వ తారీకు తిరుచానూరు పద్మావతి అమ్మవారు, తిరుమల శ్రీవారి దర్శనార్థం విచ్చేయనున్న సందర్భంగా తిరుచానూరుకు వచ్చే పలు మార్గాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు తెలియజేస్తున్నాం. ఇందులో భాగంగా శ్రీకాళహస్తి నుండి వచ్చే వాహనాలు గాజులమండ్యం కూడలి వద్ద నిలిపివేసి రేణిగుంట మీదుగా వెళ్లాల్సి ఉంటుంది. తిరుపతి, రేణిగుంట నుండి తిరుచానూరు వచ్చే వాహనాలు నారాయణాద్రి కూడలి వరకు అనుమతిస్తారు పూడి క్రాస్ నుండి వచ్చే వాహనాలు ముండ్లపూడి మీదుగా దారి మళ్లించనున్నారు.తిరుచానూరు బైపాస్ నుండి అమ్మవారి ఆలయానికి వెళ్లే రంగనాథం వీధి పూర్తిగా వాహనాల రాకపోకలు నిషేధం విధించారు.ఆలయ పరిసరాలల్లోని గేట్ 2, గేట్3, హైస్కూల్ ప్రాంతాల్లో వాహనాల పార్కింగ్ పూర్తిగా నిషేధించారు.తిరుచానూరు వాసులు కూడా పోలీస్ యంత్రాంగానికి సహకరించాలని పోలీస్ శాఖ విజ్ఞప్తి చేశారు.

## కలెక్టర్‌కు పాతపాళెం ప్రజల వినతి

కేవీబీ పురం, నవంబరు 18 ప్రభాతవార్త: ఒళ్లూరు, పాతపాళెం గ్రామాల వద్ద ఉన్న రాయలచెరువుకు పెద్ద గండి పడడంతో చెరువు కింద ఉన్న వేలాది ఎకరాల పంటలు పూర్తిగా నష్టపోయినట్టు గ్రామస్తులు జిల్లా కలెక్టర్ వెంకటేశ్వరరావుకు పాతపాళెం గ్రామస్తులు మంగళవారం విన్నవించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఆకస్మికంగా వచ్చిన నీటి ప్రవాహంతో చెరువు కట్ట కింద ఉన్న పంటలు కొట్టుకుపోయి, అనేక పొలాలు ఇసుక మేట్లతో నిండిపోయి వంకలు, వాగులు, కాలువల్లా మారిపోయాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే గ్రామానికి వెళ్లే రహదారి తెగిపోవడంతో అధికారులు ఏర్పాటు చేసిన తాత్కాలిక మార్గం భారీ వాహనాలు, పాఠశాలకు వెళ్లే స్కూలు బస్సులు రాకపోకలకు ప్రమాదకరంగా మారిందని గ్రామస్తులు పేర్కొన్నారు. పిల్లలు పాఠశాలకు వెళ్ళడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, చెరువు గండి మరమ్మతులు అత్యవసరంగా చేపట్టి, పంట నష్టాలకు తక్షణమే సాధికారిక సర్వే నిర్వహించి న్యాయమైన పరిహారం ఇవ్వాలని వారు కలెక్టర్‌ను కోరారు. పాతపాళెం మాజీ సర్పంచ్ శివప్రసాద్‌వర్మ, దొరవేలు, చంద్ర, జయరాం, దివాకర్ వర్మ, డిల్లీ గ్రామస్తులు కలెక్టర్‌ను కలసిన వారిలో ఉన్నారు.

## హౌస్ కీపింగ్ ఉద్యోగి నిజాయితీ



శ్రీకాళహస్తి,నవంబర్ 18 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో పని చేసే హౌస్‌కీపింగ్ ఉద్యోగి నిజాయితీతో వ్యవహరించి ఉద్యోగులకు మంచిపేరు తెచ్చారు. ఆలయం సమీపంలోని జ్ఞాన ప్రసూనాంబ అతిధి గృహంలో పని చేస్తున్న గున్నయ్య మంగళవారం గది శుభ్రం చేసే సమయంలో దొరికిన వస్తువును అధికారులకుఅందించారు. వివరాలు ఇలా ఉన్నాయి. జ్ఞాన ప్రసూనాంబ వసతి గృహంలో నెల్లూరుకు చెందిన శ్రీనివాసులు కుటుంబసభ్యులతో రూం నెంబర్ 33లో బస చేసారు. మంగళవారం పూజలు జరిపించుకున్న వారు ఉదయం గది ఖాళీ చేసి వెళ్ళారు.వారు వెళ్ళిన తరువాత గున్నయ్య గది శుభ్రం చేసారు. బెడ్ కింద శ్రీనివాసులు 15 గ్రాముల బరువు కల్గిన రెండు ఉంగరాలు పెట్టి మరచి పోయారు. ఈ వస్తువుకు సంబంధించి గున్నయ్య ఆలయాధికారులకు సమాచారం అం దించారు.దాంతో ఇక్కడ ఎవరు బస చేసారు.వారి చిరునామా ఏమిటి? అనే విషయాలను పరిశీలించారు. నెల్లూరుకు చెందిన శ్రీనివాసులు అని ఉండటంతో ఎఇఒ మోహన్ చరవాణి ద్వారా బాధితులను రప్పించి వివరాలు అడిగారు. అవుట్ పోస్ట్ హెడ్ కానిస్టేబుల్ నాగరాజు,ప్రోటోకాల్ ఎఇఒ మోహన్, ఎపిఆర్ఓ రవిలు శ్రీనివాసులును వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉంగరాలకు సంబంధించి సరైన సమాధానం చెప్పటంతో వారికి అందించారు. పలువురు గున్నయ్యను అభినందించారు.

## మత్తుపై ఉక్కుపాదం..గంజాయిపై పోలీసు డేగకన్ను



చంద్రగిరి, నవంబర్ 18 ప్రభాతవార్త: మత్తు కోసం యువత చేస్తున్న దుశ్చర్యలను ఉక్కుపాదంతో అణచివేస్తామని సిఐ సురేష్‌కుమార్ హెచ్చరించారు. చంద్రగిరిలో గంజాయిపై తరచూ వినిపిస్తున్న విష ప్రచారంపై ఆయన తీవ్రంగా స్పందించారు. అయితే గత కొంత కాలం క్రితమే సిఐగా బాధ్యతలు చేపట్టిన ఆయన శాంతి భద్రతల పరిరక్షణకై అంచెలంచెలుగా మండలంలోని అన్ని గ్రామాలపై పట్టు సాధిస్తున్నారు. విధినిర్వహణలో ప్రతి చిన్న విషయానికి రాజకీయ జోక్యం, సమాజంలో పెద్దమనుషుల సిఫార్సుల పట్ల తీవ్రమైన అసహనం వ్యక్తం చేశారు. తప్పుచేసిన వాడిని శిక్షించగలిగితే భవిష్యత్తులో అదే తప్పు మరొకరు చేయడానికి భయపడతారనే విషయాన్ని ఆయన గుర్తు చేశారు. చంద్రగిరి మండలంలో గంజాయిని కలిగివుండటం, వినియోగించడం, విక్రయించడం వంటి చర్యలపై ప్రత్యేకంగా పోలీసు నిఘా పెట్టినట్లు తెలిపారు. అదేవిధంగా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం చట్టరీత్యానేరమనీ, ఆ మేరకు ఎవరైనా చట్టాన్ని అతిక్రమించి మద్యం సేవించినా, మత్తుకు దోహదపడే ఉత్ప్రేరకాలను వినియోగించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మహిళలు, విద్యార్థినులు, యువతుల పట్ల ఈవ్ టీజింగ్‌కు పాల్పడితే అరదండాలు తప్పవని హెచ్చరించారు. ఇందులో భాగంగా మంగళవారం బాలికల ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల ఎదుట పోలీసులతో నిఘా పెట్టారు. పిల్లలను మత్తుకు దూరంగా వుంచాల్సిన బాధ్యతలను తల్లిదండ్రులు విస్మరించరాదని అన్నారు. బాధ్యత గల పౌరులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, స్వచ్ఛంధ సంస్థల నిర్వాహకులు, పెద్దమనుషులు, మీడియా, ప్రతి ఒక్కరూ తమ సామాజిక బాధ్యతను గుర్తెరిగి మత్తుకు సంబంధించిన ఎటువంటి సమాచారాన్నయిన తమకు తెలియజేసి సహకరించాలని కోరారు.

## పేషెంట్ల నుండి డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు

**- ఎన్టీఆర్ వైద్యసేవ కింద మెరుగైన వైద్య సేవలు- కలెక్టర్ సుమిత్‌కుమార్**



చిత్తూరు, నవంబర్ 18 ప్రభాతవార్త: జిల్లాలోని నెట్వర్క్ ఆసుపత్రుల్లో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ కింద వైద్యం కోసం వచ్చే పేషెంట్ల నుండి డబ్బులు వసూలు చేసినా, వారిని ఇబ్బంది పెట్టిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. కలెక్టరేట్‌లోని సమావేశభవనంలో మంగళవారం కలెక్టర్ సుమిత్‌కుమార్ డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్ట్ కింద సేవలు అందిస్తున్న నెట్వర్క్ ఆసుపత్రుల్లో ఫిర్యాదులు అందిన ఆసుపత్రులపై కలెక్టర్ సుమిత్ కుమార్ అధ్యక్షతన క్రమశిక్షణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ నెట్వర్క్ ఆసుపత్రుల్లో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ కింద వైద్యం కోసం వచ్చే పేషెంట్లకు నాణ్యమైన, మెరుగైన వైద్య సేలు అందించాలని ఆదేశించారు. అలాగే ఆరోగ్యమిత్రలు డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవల కోసం నెట్వర్క్ ఆసుపత్రులకు వెళ్ళే పేషెంట్లకు అవసరమైన సలహాలు, పూర్తి సహాయ సహకారాలు అందించేలా చర్యలు చేపట్టాలని ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా సమన్వయ అధికారి డాక్టర్ సుదర్శన్‌ను ఆదేశించారు. ఈ సమావేశంలో నెట్వర్క్ ఆసుపత్రులకు సంబంధించి అందిన 31 ఫిర్యాదులపై సంబంధిత నెట్వర్క్ ఆసుపత్రుల ప్రతినిధులతో కలెక్టర్ చర్చించారు. ఫిర్యాదులకు సంబంధించిన పేషెంట్ల బిల్లులకు సంబంధించిన డాక్యుమెంట్లను కలెక్టర్ సుమిత్‌కుమార్ పరిశీలించారు. ఈ సమావేశంలో నెట్వర్క్ ఆసుపత్రుల ప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీ తిరుపతి గంగమ్మగుడి కమిటీ ప్రమాణస్వీకారం



కుప్పం, నవంబర్ 18 ప్రభాతవార్త: కుప్పం గ్రామదేవత శ్రీ తిరుపతి గ ంగమ్మ అమ్మవారి ఆలయ కమిటీ మంగళవారం ప్రమాణస్వీకారం చేసింది. ప్రభుత్వ విప్, కడ పిఎసి చైర్మన్ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్‌చైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్ బిఆర్ సురేష్‌బాబు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఆలయ ట్రస్టీ ఛైర్మన్‌గా బిఎంకె రవిచంద్రబాబు, సభ్యులుగా సభ్యులుగా సంతోషమ్మ, వినాయకన్, మహేష్, శారదమ్మ, రాజ్‌కుమార్, నరేష్, వెన్నెల, మంజులాదేవి, లక్ష్మి, జ్యోతీష్‌తో పాటు ఎక్స్ అఫిషియో సభ్యులుగా అర్చకులు సోమశేఖర్ ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం కమిటీని స్థానిక నేతలు ఘనంగా సత్కరించారు. కార్యక్రమాల్లో రెస్కో ఛైర్మన్ ప్రతాప్, మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్,కడ సభ్యుడు రాజ్‌కుమార్, నేతలు గోపీనాథ్, సత్యేంద్రశేఖర్, నరేష్, తులసినాథ్, కౌన్సిలర్లు జిమ్‌దాము, సోమశేఖర్,రెస్కో డైరెక్టర్ శివ తదితరులు పాల్గొన్నారు.

## నిందితులకు శిక్ష తప్పదు : ఎమ్మెల్యే ఆరణి



తిరుపతి విద్య, నవంబర్ 18 ప్రభాతవార్త: పరకామణి చోరి కేసులో నిందితులు చట్టప్రకారం శిక్షే కాకుండా కలియుగదైవం శ్రీవేంకటేశ్వర స్వామి శిక్ష నుంచి తప్పించుకోలేరని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు హెచ్చరిం చారు. మాజీ ఏవిఎస్ ఓ సతీష్ కుమార్ మృతిపై టిటిడి మాజీ ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి వ్యాఖ్యలు విడ్డూరంగా ఉన్నాయని ఆయన అన్నారు. మంగళవారం తన నివాసంలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మీడియాతో మాట్లాడారు. పరకామణి చోరి కేసులో సిఐడి విచారణకు వస్తూ మాజీ ఏవిఎస్ ఓ సతీష్ కుమార్ చనిపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని ఆయన చెప్పారు. ప్రభుత్వం సతీష్ కుమార్ మృతిని సీరియస్ గా తీసుకుని విచారణను సిఐడి డీజి రవిశంకర్ అయ్యాన్నార్ కు అప్పగించిందని ఆయన తెలిపారు. మరణవార్త తెలిసిన వెంటనే మాజీ టిటిడి ఛైర్మన్, మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి గుమ్మడి కాయల దొంగ ఎవరంటే భుజాలు తడుముకున్నట్లు ఆత్మహత్య అని ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తిరుమల నుంచే ముఖ్యమంత్రి

**PALAMANER MUNICIPALITY**

**'e' Procurement Tender Notice**

Roc.No: 822/2025/E1, Dt :19.11.2025-Tender Notice NIT No.72-79 Rs. 61.04 lahs

| | |
|---|---|
| 1. No.of Works | :05 No's (G-Funds, 02 No (SAC), 01 No (UPHC) |
| 2. T.S.Amount / E.C.V. Amount | : 61.04 Lakhs |
| 3. Bid Document Downloading Start Date | : 19.11.2025 at 3.00pm. |
| 4. Bid Document Downloading End Date | : 27.11.2025 at 3.00 P.M. |
| 5. Bid Document Submission Closing Date | : 27.11.2025 at 3.30. P.M. |
| 6. Price Bid Opening Date | : 27.11.2025 at 3.31 P.M. |

7. Name & Address of the Concerned Officer: Commissioner, Palamaner Municipality, Palamaner-517 408

Further details can be seen @ e 'procurement market place at https://tender.apeprocurement.gov.in from 19.11.2025 at 03.00P.M.

Sd/-Commissioner, Palamaner Municipality